ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 13, అక్టోబర్ 2026 16 పేజీలు





# ఖమ్మానికి.. ఆధ్యాత్మిక వైభవం

- భక్తి వైభవానికి తొలి అడుగు.. ఖమ్మంలో శ్రీవారి ఆలయ శంకుస్థాపన
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఆధ్యాత్మిక వారధిగా ఖమ్మం
- కులమతాలకు అతీతంగా ధర్మమార్గంలో సాగాలి
- ఖమ్మం గడ్డపై గోవిందుడి దివ్యక్షేత్రం
- వేదమంత్రాల నడుమ శ్రీవారి ఆలయానికి భూమిపూజ
- శ్రీవారి ఆలయ నిర్మాణానికి తుమ్మల కృషి కీలకం
- భక్తుల భాగస్వామ్యంతో శ్రీవారి దివ్యాలయం
- ఖమ్మం ఆధ్యాత్మిక చరిత్రలో నూతన అధ్యాయం
- సనాతన ధర్మ పరిరక్షణకు ఆలయాలు కేంద్రాలు
- శ్రీవారి సేవలో భాగస్వాములు కండి
- రూ.3.40 కోట్లతో ఆలయ ప్రహరీ నిర్మాణం
- రూ.1.46 కోట్ల విరాళాల ప్రకటన

## శ్రీవారి ఆలయానికి శ్రీకారం

**ప్రభాతవార్త / ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 12:** ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యం లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీనివాసుడు ఖమ్మంలో కొలువు దీరేందుకు తొలి అడుగు పడిందని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నా రు. ఖమ్మం అర్బన్ మండలం దరుసులాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 4082లో నిర్మించనున్న ఆలయానికి వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా భూమిపూజ, శంకుస్థాపన నిర్వహించారు. చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు.

సీఎస్‌లో...





# పుష్కరాల పనులకు వేగం పెంచాలి

- పెండింగ్ పనులను గడువులోగా పూర్తి చేయాలి
- ఘాట్ల విస్తరణపై కలెక్టర్లతో చర్చించి తుది నిర్ణయం
- భద్రాచలంలో వైకుంఠధామానికి ప్రత్యేక మార్గం
- పరిశీలన



సీఎస్‌లో...

**భద్రాచలం, అక్టోబరు 12(ప్రభాతవార్త):** గోదావరి పుష్కరాల నిర్వహణకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల కోసం అదనంగా అవసరమైన నిధుల ప్రతిపాదనలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ నుంచి సోమవారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి గోదావరి నదీ తీర జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుష్కరాల ఏర్పాట్ల పురోగతి, టెండర్ల ప్రక్రియ, భూసేకరణ, నిధుల విడుదల, ఘాట్ల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కొత్తగూడెంలోని ఐడీఓసీ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు.

రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన టెండర్ల మినహాయింపు ప్రక్రియను త్వరగా పరిష్కరించాలని, భూసేకరణకు



16లో..

## భద్రాద్రి రామాలయంలో ఆదిలక్ష్మి అలంకారం

- సిరిసంపదలు ప్రసాదించే తల్లి దివ్యమంగళ స్వరూపం
- శరన్నవరాత్రుల్లో భక్తిభావంతో ప్రత్యేక పూజలు

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త

# 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు



## వ్యాసరచన, షార్ట్‌ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించడంతో పాటు ప్రజలకు పోలీస్ శాఖ సేవలు, బాధ్యతలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఓపెన్ హౌస్‌లు, రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, అమరవీరుల కుటుంబాల పరామర్శ చేపట్టనున్నారు. పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల భద్రతలో పోలీసుల పాత్రపై అవగాహన కల్పించనున్నారు. పోలీస్ కళాబృందం ద్వారా పాటల కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రధాన కూడళ్లలో సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేయనున్నారు.

**విద్యార్థులు, పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు**

తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పోలీసుల–పౌరుల పాత్ర, మాదకద్రవ్యాల నివారణ అంశాలను కేటాయించారు. డిగ్రీ, ఆపై చదువుతున్న విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగం నివారణ, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో వ్యక్తిగత పాత్ర వంటి అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.

కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి పోలీస్ సిబ్బందికి ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, సోషల్ మీడియా వినియోగంపై; ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు ప్రజల మన్ననలు పొందేందుకు పోలీసుల కృషి, పోలీస్ వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై పోటీలు ఉంటాయి. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

**షార్ట్‌ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలకు ఆహ్వానం**

జిల్లాలోని విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని ఎస్పీ తెలిపారు. పోలీసుల సేవలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాల నిర్మూలన, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసుల సేవలు తదితర అంశాలపై ఫోటోలు, వీడియోలు రూపొందించవచ్చన్నారు. షార్ట్‌ఫిల్మ్ నిడివి మూడు నిమిషాలకు మించకూడదని, ఉత్తమ ఎంట్రీలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. పోటీల్లో పాల్గొనేవారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైభాగంలోని ఐటీ కోర్ విభాగంలో సీఐ రాముకు అందజేయాలని సూచించారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

# జిల్లా పోలీసు నిఘా వ్యవస్థకు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్





## 467 సీసీటీవీ కెమెరాల అనుసంధానం..

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి: ఎస్పీ



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ప్రారంభించారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన ఈ కేంద్రాన్ని ప్రారంభించి, పోలీసు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు, పోలీస్ స్టేషన్లలోని కెమెరాలను ఈ కేంద్రానికి అనుసంధానించారు. ప్రస్తుతం మొత్తం 467 సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగనుంది. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం, నేరాల దర్యాప్తు, అత్యవసర సమయాల్లో వేగంగా స్పందించడం ఈ వ్యవస్థతో సులభతరం కానుంది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఎస్పీ ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

## నిర్ణీత గడువులో భూ వినియోగ సర్వే పూర్తి చేయాలి

## అధికారులకు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశం

**భద్రాచలం, ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత అధికారులు నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిరుద్యోగుల సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి, పెండింగ్ లేకుండా గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అనంతరం భద్రాచలం గ్రామంలో భూ వినియోగ సర్వే పునఃపరిశీలన పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఖచ్చితమైన భూ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యమిస్తూ నిర్ణీత గడువులోగా సర్వే పనులు పూర్తి చేయాలని సర్వేయర్ గౌతమి, ఆమె బృందాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డి, వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# పొలిమేర రోడ్డును పరిశీలించిన జీపీఓ రోజా

## వార్త దినపత్రిక కథనానికి స్పందన



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 11:** మండల కేంద్రమైన జూలూరుపాడు పొలిమేర రోడ్డు ఆక్రమణపై ఈ నెల 6వ తేదీన 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి రెవిన్యూశాఖ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో జూలూరుపాడు రెవెన్యూ జీపీఓ రోజా సోమవారం పొలిమేర రోడ్డును సందర్శించి, ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారికి సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు వివరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు మాట్లాడుతూ తరతరాలుగా ఉన్న పొలిమేర రోడ్డు గతంలో ఎంతో విశాలంగా ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు ఆక్రమణకు గురవడంతో దాని విస్తీర్ణం తగ్గిపోయిందని వివరించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఈ రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టే ముందు రెవెన్యూ రికార్డుల ఆధారంగా రోడ్డుకు సంబంధించిన అసలు హద్దులను గుర్తించాలని వారు జీపీఓకు సూచించారు. అధికారులు రికార్డుల ప్రకారం హద్దులను నిర్ధారిస్తే, రోడ్డు పరిధిని స్పష్టంగా గుర్తించి, ఆ మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడే పొలిమేర రహదారిని పరిరక్షించడంతో పాటు, ఆక్రమణల అంశంపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సైతం కోరుతున్నారు.

# వి.బి.జి. రామ్ జీ పథకంపై సమీక్ష సమావేశం

**పాల్వంచ, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** పాల్వంచ మండలంలో వి.బి.జి. రామ్ జీ పథకం అమలుపై జిల్లా పరిషత్ సీఈఓ బి. నాగలక్ష్మి అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ గ్రామాల్లో ఫామ్ పాండ్లు, సోక్ పిట్స్, రీచార్జ్ పిట్స్ వంటి నీటి సంరక్షణ పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ బి. నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో పి. రాజారావు, ఎంపీఓ షేక్ షబ్నా, ఏపీఓ రఘుపతి, ఈసీ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సిరిపురం మేజర్ ఆధునికరణ పనుల్లో పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు ఫిర్యాదు





తల్లాడ అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఏన్కూరు ప్రధాన కాలువ నుండి సిరిపురం మేజర్ ఆధునికరణ పనులు భాగంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వందల సంవత్సరాల చరిత్ర కలిగిన వృక్షాలను నేలమట్టం చేశారని దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఆపద వెంకట రామారావు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో శ్రీధర్ రాజుకు ఫిర్యాదు చేశారు కాలువల పనులకు తాము వ్యతిరేకం కాదని వంద సంవత్సరాలు పైగా చరిత్ర కలిగిన వృక్షాలను లక్ష్మీ నగర్ వద్ద నామరూపాలు లేకుండా చెట్లు నరికి ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు సాగర్ కాలువల ఆధునీకరణ సమయంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని ఓ సాధారణ చెట్టు నరికితే 10 మొక్కలు నాటాలని నిబంధన ను తుంగలో తొక్కి పెద్ద పెద్ద వృక్షాలను పని అద్దు తగులుతుందని లక్ష్యంతో చెట్లను నరకడం సరైనది కాదని అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు

## పోట్రు ప్రకాష్ రావుకు నివాళులు



తల్లాడ అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఇటీవల పాత మిట్టపల్లి లో అనారోగ్యంతో మృతి చెందిన పోట్రు ప్రకాష్ రావు కుటుంబ సభ్యులను ప్ర వాస భారతీయుడు ముప్వ సత్యనారాయణ ప్రముఖ వ్యాపారి పానంగులపాటి లక్ష్మీనారాయణ పరామర్శించి చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయనకుమారుడు ముప్వా శ్రీనివాసరావునుమరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో ఎంతో సౌమ్యుడుగా పేరు న్న ప్రకాష్ రావు మరణం తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో ముప్వ రోశయ్య తెలగారం మాజీ సర్పంచ్ భూక్య కాళోజి పాల్గొన్నారు

## నిజాముద్దీన్‌కు ఘన సన్మానం

తల్లాడ అక్టోబర్ 12 ప్రభాతవార్త



మైనార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్ కు ముస్లింల ఆధ్వర్యంలో ఘన సన్మానం.. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ తల్లాడ మండల అధ్యక్షులుగా నియామకం అయిన షేక్ నిజాముద్దీన్ కు సోమవారం తల్లాడ ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముస్లిం మత పెద్దలు సదర్ అక్బర్, మౌలానా, ముజిద్ రెహమాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ముస్లింలకు ఈ పదవి రావడం హర్షనీయమన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ముస్లింలను గుర్తించి ఈ పదవి ఇవ్వటం పట్ల ముస్లిం సోదరులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి ముస్తఫా, పటాన్ నాగులుమీరా, ఏన్కూర్ షేక్ నిజాముద్దీన్, డాక్టర్ సైదా ఖాజా మియా, షేక్ చాంద్ పాషా, జానీ, షేక్ జానీమియా, కాసింసా గద్దె, మాజీ నాయక్ సదర్ షేక్ మెహరాజ్, షేక్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్ల బంజర్ లో వృద్ధుడు ఆత్మహ త్య

కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవా ర్త

కల్లూరు మండలం రాళ్ల బంజరులో వృద్ధుడు దిరిశాల మంగయ్య (63) ఆదివారం రాత్రి ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. వారికి ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది ఈ విషయమై భౌతిక దేహమును కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించండి

కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవా ర్త



ఎలి నీ నో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో వ్యవసాయ కూలీలకు పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు ఆధ్వర్యంలో కల్లూరు సబ్ కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా బి కే యం యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాటి వెంకటేశ్వరరావు కార్యదర్శి సిద్దినేని కరుణకుమార్ ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేము రాంబాబు లు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కూలి పనులు లేక ఇబ్బంది పడుతున్న కూలీలకు మోలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా ఇబ్బంది పెడుతున్నాయని వర్షాభావ పరిస్థితులు కూలి పనులు లేక ఇబ్బందులు పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని కూలీలకు ఒక్కొక్క కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయల కూలి ఇవ్వాలని 9 రకాల నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా సబ్సిడీపై ఇవ్వాలని వారానికి ఒకసారి కూలి డబ్బులు చెల్లించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఉపాధి కూలీల సమస్యలపై ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు ఈనెల 28వ తేదీ కల్లూరులో డివిజన్ రెవిన్యూ డివిజన్ స్థాయి సదస్సు నిర్వహించబడుతుందని ఈ సదస్సుకు కల్లూరు పట్టణంలోనే కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్తో పెద్ద ఎత్తున జరిగే సదస్సు ను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు



## కారు ద్విచక్రవాహనం ఢీ: ఇద్దరు యువకులకు గాయాలు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 12)



దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామ శివారులో సోమవారం కారు ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి పర్ణశాల వైపు నుండి ద్విచక్ర వాహనంపై సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీను పైడిగూడెం గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే ఇద్దరు యువకులు లక్ష్మీనగరం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది దీంతో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై నుండి కిందకు పడిపోగా వారికి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రులను దుమ్ముగూడెం పి హెచ్ సి తరలించి ప్రాథమిక చికిత్సలు నిర్వహించిన అనంతరం 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు జరిగిన ప్రమాదంపై దుమ్ముగూడెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## శ్రీ గాయత్రీ దేవి అవతారం

తల్లాడ అక్టోబర్ 12 ప్రభాతవార్త



తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా రెండో రోజు శ్రీ గాయత్రి దేవి అవతారంగా తీర్చిదిద్దారు ఈ సందర్భంగా భక్తులు తరలిరాగా అలంకరణలో పులి నరేష్ విజయ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ మాధవి పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి.

**పనులు ప్రారంభించకుంటే ప్రధాన రహదారి దిగ్బంధం**

**అధికారులకు వారం రోజులు గడువు**

**మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య హెచ్చరిక**

అశ్వాపురం ,ప్రభాతవార్త,అక్టోబర్ 12:

మణుగూరు నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై మొండికుంట గ్రామ పరిధిలో ఏర్పడిన భారీ గుంతలకు వారం రోజుల్లో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని,లేని పక్షంలో జరిగే ఆందోళనలకు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని,ఇదే చివరి హెచ్చరిక అని మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య అధికారులకు అల్టిమేటం జారీచేశారు.సోమవారం మొండికుంట గ్రామ పంచాయతీ లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామం లోని ఆర్ అండ్ బి రహదారిపై తాత్కాలికంగా మట్టి పోయడం తో గ్రామస్థులు, ప్రయాణికులు, వ్యాపార స్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మొండికుంట గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ఆవేదన వ్యక్తం చేశారు.రహదారిపై తక్షణమే నాణ్యమైన మరమ్మతులు చేపట్టి, పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మించాలని ఆమె ఆర్ అండ్ బి శాఖ అధికారులను డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే ప్రధాన రహదారిని దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.గ్రామం మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. గుంతల్లో మట్టి పోయడంతో భారీ వాహనాలు, ఇసుక లారీలు రాకపోకలు సాగించే సమయంలో విపరీతంగా దుమ్ము లేస్తోందన్నారు.ముఖ్యంగా భారీ వాహనాల వెనుక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు దారి సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.దుమ్ముతో ప్రజలకు అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయని, రహదారిపై ఎగిసిపడుతున్న దుమ్ము కారణంగా స్థానిక ప్రజలు, దుకాణదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మర్రి సంధ్య పేర్కొన్నారు. రహదారి పక్కన నివసించే కుటుంబాలు, వ్యాపారాలు నిర్వహించుకునే వారు దుమ్ము సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. తాత్కాలికంగా పంచాయతీ ట్యాంకర్ ను ఉపయోగించి నీళ్లు కొట్టించినా తాత్కాలిక ఉపశమనమేనని,ఇక సమస్య పరిష్కారానికి ఎదురు చూసే ఓపిక పంచాయితీ సర్పంచ్ గా నాకు,మా గ్రామ పంచాయతీ ప్రజలకు లేదని,అధికారులకు వారం రోజులు గడువు ఇస్తున్నామని,ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి,రహదారిపై శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్ మర్రి సంధ్య డిమాండ్ చేశారు.



తాత్కాలికంగా మట్టి పోసి చేతులు దులుపుకో వడం కాకుండా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులకు వారం రోజుల గడువు ఇస్తున్నట్లు ప్రకటించారు.గడువులోగా పనులు ప్రారంభిం చకపోతే గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు, తమకు మద్దతుగా నిలిచే ప్రజా సంఘాలతో కలిసి ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే రహదారిని దిగ్బంధిస్తామని,అధిక లోడుతో ప్రయాణించే భారీ వాహనాలు,ఇసుక లారీల రాకపోకలను కూడా అడ్డుకుంటామని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు వెం టనే స్పందించాలని, ప్రమాదాలకు తావులేకుండా రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆమె కోరారు.గడువులోగా సమస్య పరిష్కరించకపోతే తలెత్తే ఆందోళనలకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని సర్పంచ్ మర్రి సంధ్య స్పష్టం చేశారు.




# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

## అంతర్జాతీయ గాంధీ పథం అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి

**భద్రాచలం, ప్రభాతవార్త:**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని అంతర్జాతీయ గాంధీ పథం అధ్యక్షుడు డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక కార్యకర్తలతో కలిసి భద్రాచలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ, గాంధీ పథం ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు భాగస్వాములై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని




పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గంలోని వార్డు స్థాయి వరకు గాంధీ పథం కమిటీలను విస్తరించి, రాహుల్ గాంధీ చేపడుతున్న ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అట్టడుగు స్థాయి వరకు గాంధీ పథం కమిటీలను విస్తరిస్తామని తెలిపారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే వరకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ పథం డివిజనల్ కన్వీనర్ తాండ్ర నరసింహారావు, జిల్లా సభ్యుడు హనుమంతు, మండల అధ్యక్షుడు గంజి సంపత్, రామచంద్ర, రాము, మల్లేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు చెరువుపై కరకట్ట నిర్మాణాన్ని నిలిపివేయాలి

## 45 మత్స్యకార కుటుంబాలకు న్యాయం చేయాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మత్స్యకార సొసైటీ సభ్యులు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ గ్రామ పరిధిలోని కొల్లు చెరువుపై ప్రభుత్వం చేపడుతున్న కరకట్ట నిర్మాణం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తూ మత్స్యకార సొసైటీ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. కరకట్ట నిర్మాణ పనులను నిలిపివేయాలని లేదా నష్టపరిహారం చెల్లించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. బూర్గంపహాడ్ మండలంలోని సర్వే నంబర్ 136లో ఉన్న కొల్లు చెరువుపై సుమారు 45 మత్స్యకార కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని సొసైటీ సభ్యులు తెలిపారు. చెరువు మీదుగా కరకట్ట నిర్మాణం చేపడితే చేపల పెంపకానికి, నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడటంతో పాటు తమ కుటుంబాల జీవనాధారం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల ఉపాధికి నష్టం కలగకుండా సంబంధిత అధికారులతో పాటు మత్స్యశాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని కోరారు. కరకట్ట నిర్మాణం వల్ల కలిగే ప్రభావాన్ని పరిశీలించి, నష్టపోతున్న మత్స్యకార కుటుంబాలకు ఫిషరీస్ పాలసీ ప్రకారం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తమ జీవనోపాధిని కాపాడేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు గుండె నరసింహారావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి రక్షించండి

## ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 12)**

మండల కేంద్రం లక్ష్మీనగరంలోని కోతుల బెడదవల్ల ప్రజలు వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కోతుల బెడదనుండి ప్రజలను రక్షించాలంటూ లక్ష్మీనగరం గ్రామ పంచాయతీ సర్పంచ్ సరియం రాజమ్మ పలువురు గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో వివేక్ రామ్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు ఇటీవల గ్రామ పంచాయతీ పరిధిలో కోతులు ఎక్కువగా సంచరిస్తున్నాయని ప్రజలను కరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వ్యాపారస్తులు సైతం వ్యాపారాలు నడుపుకోలేని పరిస్థితిలో ఉన్నారని కోతులను అరికట్టేందుకు గ్రామపంచాయతీకి తగిన నిధులు కేటాయించాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు దైవ కార్యక్రమాలు నిర్వహించే భక్తులపై కూడా కోతులు వెంటపడుతూ భయానికి గురి చేస్తున్నాయని తక్షణమే కోతులను అరికట్టేలా చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు



# పర్ణశాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**దుమ్ముగూడెం : ప్రభాతవార్త (అక్టోబర్ 12)**



తుమ్ముగూడెం మండలం పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో దసరా సందర్భంగా శరన్నవరాత్రి ఉత్స వాలు సోమవారం ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం స్నాపనతిమంజనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఆదిలక్ష్మి అలంకారం లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారికి సహస్రనామాలతో కుంకుమార్చన కార్యక్రమం విశేషప్రసాద నివేదన తీర్థప్రసాద గోష్టితో మొదటి రోజు కార్యక్రమం నిర్వహించారు పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఇంచార్జి వాసు ఆలయ వేద పండితులు కిరణ్ కుమార్ ఆచార్యులు భార్గవాచార్యులు నరసింహ చార్యులు సాయి వెంకటాచార్యులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# క్రాంతి విలాస్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 12)**




క్రాంతి విలాస్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు దుమ్ముగూడెం సెర్ప్ కార్యాలయం వద్ద మండలం లోనీ గ్రామ సమైక్య సభ్యులు వివోఏ లు సే కోచ్ లు మండల సమాఖ్య సిబ్బంది బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆటపాటలతో అలరించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎం పి డి ఓ వివేక్ రామ్ డిప్యూటీ తాసిల్దార్ భరణిబాబు హాజరయ్యారు

# మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ సేవలు

## సంక్షేమ పథకాల అమలుపై కేంద్ర కార్యదర్శి సమీక్ష

## ఆది సేవా కేంద్రాల ఏర్పాటుకు సూచనలు.

## గిరిజనుల జీవనోపాధుల అభివృద్ధికి కార్యాచరణ

**భద్రాచలం, అక్టోబరు 12(ప్రభాత వార్త):**

ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టాలని, మారుమూల గిరిజన గ్రామాలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రంజనా చోప్రా అధికారులకు సూచించారు. గిరిజన అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పటిష్ఠంగా అమలు చేస్తూ, అర్హులైన



కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాల వారీగా నిర్వహించిన సమీక్షలో గిరిజన సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రభుత్వ సేవల విస్తరణపై ఆమె అధికారులతో చర్చించారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డీఏజీజీయూఏ) అమలు, ఆది సేవా కేంద్రాల ఏర్పాటు, ఆది కర్మయోగి వాలంటీర్ల గుర్తింపు, మ్యాపింగ్, నమోదు ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఐటీడీఏల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడంతోపాటు గిరిజనుల జీవనోపాధుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆది సేవా సమయ్, ఆది సేవా దిన్ కార్యక్రమాల నిర్వహణ, సీబీసీ ఐగాట్ మైక్రోసైట్‌లో కోర్సుల నమోదును సులభతరం చేయడం, వివిధ ప్రభుత్వ పథకాల మధ్య సమన్వయం పెంపొందించడం వంటి అంశాలపై సమీక్షించారు. గిరిజన మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రాణి దుర్గావతి ఆదివాసీ మహిళా సమ్మేళనం నిర్వహణకు సంబంధించిన అంశాలపైనా చర్చించారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని, మారుమూల ప్రాంతాల్లోనూ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా అధికారులు కృషి చేయాలని రంజనా చోప్రా సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, పీవీటీజీ అధికారి గన్యా, సిబ్బంది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాలలో వైద్య శిబిరం

**దుమ్ముగూడెం: ప్రభాత వార్త (అక్టోబర్ 12):** దుమ్ముగూడెం మండలం పర్ణశాల పి హెచ్ సి పరిధిలోగల పులిగుండాల గ్రామంలో పి హెచ్ సి డాక్టర్ డాక్టర్ నయన ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు అలాగే గ్రామంలో ఆర్ ఎఫ్ ఎస్ సర్వే ఇంటింటి సర్వే నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 56 మందికి జలుబు దగ్గుకు సంబంధించిన ఉచిత మందులు పంపిణీ చేశారు జ్వరాలు ఉన్నవారికి రక్త పరీక్షలు చేయడం వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ నయన ప్రజలతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మలేరియా దోమలు పుట్టకుండా చేయాలని మనం వాడుకునే నీళ్ల తొట్టెలను రెండు రోజులకోసారి శుభ్రం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఏఎన్ఎం సావిత్రి నర్సమ్మ ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 12: (ప్రభాతవార్త)



ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం మల్లన్నపాలెం గ్రామానికి చెందిన ఎస్.కే. జాన్ బీ తన సదరం సర్టిఫికెట్‌లో తప్పుడు వివరాల కారణంగా దివ్యాంగుల పింఛన్ నిలిచిపోయిందని, తిరిగి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. పీడీఎస్‌యూ అధ్యక్షుడు టి. లక్ష్మణ్ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పేరుతో ముందస్తు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్న వేదాంత లెర్నింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దీనిపై పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం పట్టణానికి చెందిన ఎస్.కే. ఆఫ్సానా తాను ఎంబీఏ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# అగ్రి ఎంప్లాయిస్ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 12: (ప్రభాతవార్త)

ఆదివారం నాడు జరిగిన ఖమ్మం అగ్రి ఎంప్లాయిస్ జనరల్ బాడీ మీటింగ్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో సభ్యులు సుమారు 80 మంది ఎన్నికలు లేకుండానే ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ఎన్నుకోవడం అభినందనీయం. నూతన కమిటీ అధ్యక్షులు ఎన్నికైన డి.వి.ఎస్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంఘంలో సభ్యులకు ఎలాంటి కష్టం ఏర్పడిన వెంటనే అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఎంప్లాయిస్ నూతన కమిటీ సంఘ సేవలో భాగంగా పేదలకు అన్నదానం, రక్తదానం అవసరాన్ని బట్టి చేయడం జరుగుతుందని తెలియజేశారు. నూతన అధ్యక్షులుగా డి.వి ఎస్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ గా రాజశేఖర్, సెక్రటరీగా ఎస్ వీరబాబు, జాయింట్ సెక్రటరీగా డి సుధాకర్, ట్రెజరర్ గా శ్రీధర్, కోఆర్డినేటర్లుగా టి. మల్లేష్, రాము, వెంకన్న తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కమిటీ సభ్యురాలిని తొలగించి, విశ్రాంత పోలీసు అధికారులకు న్యాయం చేయాలి**

**విశ్రాంత పోలీసు అధికారుల సంఘం, ఖమ్మం జిల్లా డిమాండ్**

ఖమ్మం అర్బన్ అక్టోబర్ 12 (ప్రభాత వార్త )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం ఏర్పాటు చేసిన న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలులో ఎదురవుతున్న సమస్యలు విశ్రాంత పోలీసు అధికారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని ఖమ్మం జిల్లావిశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు నగదు రహిత వైద్య సేవలు పొందేలా, ప్రభుత్వం, బాధితుల మధ్య సమన్వయం సాధించేలా సంబంధిత కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమే. అయితే, క్షేత్రస్థాయిలో విశ్రాంత పోలీసు అధికారులు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత కలిగిన కమిటీ సమర్థవంతంగా స్పందించకపోవడం విచారకరమని సంఘం పేర్కొంది. దీనివల్ల వృద్ధాప్యంలో ఉన్న విశ్రాంత పోలీసు అధికారులు ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. కమిటీ సభ్యురాలు శ్రీమతి ఉమారెడ్డి వ్యవహారశైలిపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించాలని, ఆమె బాధ్యతల నిర్వహణపై సమీక్ష జరపాలని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ప్రైవేట్ ఆసుపత్రులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా విచారణ ద్వారా నిర్ధారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి విశ్రాంత పోలీసు అధికారులకు న్యాయం చేయాలని సంఘం కోరింది. లేనిపక్షంలో, ఇతర పోలీసు సర్వీస్ అసోసియేషన్లతో సమన్వయం చేసుకుని, కమిటీ సభ్యురాలి తొలగింపు సహా తమ డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం, ఖమ్మం జిల్లా హెచ్చరించింది.

# ఖమ్మంలో తంజీమ్ఎఇన్సాఫ్ నగర మహాసభ

**నూతన కమిటీ ఎన్నిక భవిష్యత్ కార్యాచరణ.**

ఖమ్మం టౌన్ ,ప్రభాతవార్త అక్టోబర్ 12.

స్థానిక బైపాస్ రోడ్డులో ఎస్.కె. సైదా అధ్యక్షతన తంజీమ్ఎఇన్సాఫ్ నగర నూతన కౌన్సిల్ సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ మరియు, సామాజిక పరిస్థితులపై కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మొహమ్మద్ సలాం మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటూ తీవ్రంగా నిరక్ష్యం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రభుత్వ తీరుకు ప్రజల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని సమావేశంలో నిర్ణయించారు. మత సామరస్యాన్ని పరిరక్షించాలని, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాలని ఈ సందర్భంగా ప్రత్యేక తీర్మానం చేశారు. నగర నూతన కార్యవర్గం (ఏకగ్రీవ ఎన్నిక):సమావేశానంతరం ఏరియాల వారీగా నగర స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు: మొహమ్మద్ మసీయుద్దీన్ అధ్యక్షుడు: నిజాంపేట్ యాకుబ్ ఉపాధ్యక్షులు: ఎండీ. జాకిర్, సైదా బేగం ప్రధాన కార్యదర్శి: ఎండీ. మజీద్ సహాయ కార్యదర్శులు: మహబూబ్ పాషా, జకీయ, ఎస్.కె. చానా, బేగం, పర్వీన్ ప్రచార కార్యదర్శి: అక్రమ్ఏరియా వారీగా నూతన కమిటీలు:1.వన్ టౌన్ ఏరియా కమిటీ: అధ్యక్షుడు: సానిటరీ యాకుబ్ ఉపాధ్యక్షులు: వహబ్, ఎస్.కె. ఖాజా కార్యదర్శి: ముజామ్మిల్ సహాయ కార్యదర్శులు: తుమ్మలగడ్డ యాకుబ్, సైదా బేగం, అస్లం, నాగుల్ మీరా2.టూ టౌన్ ఏరియా కమిటీ: అధ్యక్షుడు: ఎస్.కె. చానా ఉపాధ్యక్షులు: అమీర్ హంజా, కరీం కార్యదర్శి: ట్రాక్టర్ రెహమాన్ సహాయ కార్యదర్శులు: ఎస్.కె. మీరా, తోట మస్తాన్, డాక్టర్ ఖాసీం పాషా3.త్రీ టౌన్ ఏరియా కమిటీ: అధ్యక్షుడు: టింకరింగ్ షరీఫ్ కార్యదర్శి: మహబూబ్ పాషా సహాయ కార్యదర్శి: బాషా భాయ్4.ఖానాపురం హవేలి కమిటీ: అధ్యక్షుడు: ఎస్.కె. అక్రమ్ కార్యదర్శి: ఎండీ. జాకిర్ వర్కింగ్ ప్రెసిడెంట్: యూసుఫ్ కోశాధికారి: యాకుబ్ పాషా ఉపాధ్యక్షుడు: అజీమ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి: రఫీ ప్రచార కార్యదర్శి: జమీరుద్దీన్ ఈసీ మెంబర్లు: ఫయిమ్, ఫతే మొహమ్మద్తదితరులు ఏకగ్రీవంగా అన్ని కమిటీలు ఎన్నుకున్నారు మతసామరస్యాన్ని ప్రజాస్వామ్యాన్ని హిందూ ముస్లిం భాయి భాయి అని భారతీయ పౌరులుగా ఐక్యతను మరో మారు స్వతంత్ర ఉద్యమాన్ని గుర్తు చేసుకొని ఆనాడు చేసిన ఉద్యమాన్ని గుర్తు చేసుకొని ఇప్పుడు మరబిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రతి పౌరుడు కంకణబద్ధులై వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పిలుపునిచ్చారు




## శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో

# ఘనంగా 'ప్రారంబ్ 2కె 26' స్వాగత వేడుకలు

**నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి**

**తెలంగాణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైరాం**

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 12, ప్రభాత వార్త:




పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో నూతనంగా ఇంజినీరింగ్ విద్యలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ప్రారంబ్ 2కె 26' పేరుతో స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ జిల్లా మేనేజర్ దినేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జైరాం మాట్లాడుతూ, విద్యార్థులు ఇంజినీరింగ్ విద్య ప్రాధాన్యతను తొలి సంవత్సరం నుంచే గుర్తించి, తమ భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యను ప్రణాళికాబద్ధంగా అభ్యసిస్తూ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చున్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, నూతన సాంకేతిక అంశాలపై నిరంతరం శిక్షణ పొందాలని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే, ఇంజినీరింగ్ చివరి సంవత్సరం నాటికి మెరుగైన వార్షిక వేతన ప్యాకేజీలతో కూడిన ఉద్యోగాలను సాధించే అవకాశాలు పెరుగుతాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ జిల్లా మేనేజర్ దినేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.




# ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యం వద్దు

**నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి..**

**జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరక్ష ్యం, జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డీఆర్వో పద్మావతితో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, మౌలిక వసతులకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. తక్షణమే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతులు అందించి, సంబంధిత ఆధార పత్రాలు సమర్పించాలని సూచించారు.

**ప్రజావాణిలో ప్రధాన వినతులు**

అశ్వాపురం మండలం నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డిపై నిధుల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వినతి అందింది. గుండాల మండలం కొడవ దంచ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మణుగూరు మండలం అజయ్‌నగర్‌కు చెందిన చిట్టిమల్ల శిరీష అంగన్‌వాడీ టీచర్ నియామకంలో రెసిడెన్షియల్ సర్టిఫికెట్ అంశంపై విచారణ జరిపి న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. మల్లేపల్లికి చెందిన తడికల ఆకాంక్ష అంగన్‌వాడీ టీచర్ నియామకంలో మెరిట్ ఉన్నప్పటికీ ఎంపిక చేయలేదని, విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలం రోడ్ కాదు.. కొత్తగూడెం రైల్వే స్టేషన్‌గా మార్చాలి!

**కేంద్ర రైల్వే మంత్రి, దక్షిణ మధ్య రైల్వే జీఎంకు ఎమ్మెల్యే కూనంనేని లేఖలు**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పేరును తక్షణమే కొత్తగూడెం రైల్వే స్టేషన్‌గా మార్చాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు సోమవారం లేఖలు రాశారు. కొత్తగూడెం పట్టణం నడిబొడ్డున ఉన్న రైల్వే స్టేషన్‌కు భద్రాచలం రోడ్ అనే పేరు ఉండటం వల్ల ప్రయాణికుల్లో గందరగోళం నెలకొంటోందని కూనంనేని పేర్కొన్నారు. భద్రాచలం పట్టణం స్టేషన్‌కు దూరంగా ఉందని, కొత్తగూడెం ప్రాంతమే ఈ రైల్వే సేవలతో నేరుగా అనుసంధానమై ఉందని వివరించారు.ప్రాంతీయ అస్తిత్వం ప్రతిబింబించాలిస్టేషన్ పేరు స్థానిక భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని, ప్రాంతీయ అస్తిత్వాన్ని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా కొత్తగూడెం రైల్వే స్టేషన్‌గా నామకరణం చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని రైల్వే ఉన్నతాధికారులు ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కూనంనేని విజ్ఞప్తి చేశారు.

## భద్రాద్రి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**రైతు సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ఏఐకేఎస్ ధర్నా**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన పరిహారం అందించాలని ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అర్హులైన పోడు రైతులకు హక్కు పత్రాలు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు అందించాలని కోరారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతోపాటు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ మాట్లాడుతూ రైతులకు ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం అందించాలని, రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి, పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. రైతు సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, వి.పూర్ణచందర్‌రావు, వై.ఎస్.గిరి, గుర్రం వెంకటేశ్వర్లు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో శైలేష్‌కు రజతం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



12వ తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2026లో కొత్తగూడెంకు చెందిన బి. శైలేష్ అండర్-12 బాలుర కిడ్స్ జావెలిన్ త్రో విభాగంలో 37.44 మీటర్ల దూరం విసిరి రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శైలేష్‌కు మెడల్ వేసి సత్కరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్, కోచ్‌లు డి. మల్లికార్జున రావు, ఎస్.కె. రియాజ్ పాషా తదితరులు శైలేష్‌ను అభినందించారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, బాలికల హక్కులపై అవగాహన

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**





చుంచుపల్లి హైస్కూల్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్స వం, అంతర్జాతీయ బాలికా దినోత్స వం సందర్భంగా న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎం. రాజేందర్ ఆదేశాల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చల్లగాలి సాహితి విద్యార్థులకు అవగాహ న కల్పించారు. మానసిక ఒత్తిడిని అధిగమించడం, బాలికల విద్య, సమాన హక్కులు, భద్రత, సాధికారతపై వివరించారు. పోక్సో చట్టం-2012, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించి బాలల హక్కులను పరిరక్షి ంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన

**ఈ నెల 15లోపు లాభాల వాటా ప్రకటించేలా చర్యలు**

**మెడికల్ బోర్డులు, సొంతింటి పథకంపై చర్చలు**

**రుద్రంపూర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, యాజమాన్యంతో జరిపిన చర్చల్లో పురోగతి లభించిందని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీలోపు లాభాల వాటా ప్రకటించి కార్మికుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రతి నెలా ఏరియా ఆసుపత్రుల్లో మెడికల్ బోర్డులు నిర్వహించడం, కార్మికుల సొంతింటి పథకం ప్రారంభం, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు అంశాలను కూడా చర్చించినట్లు వెల్లడించారు. అలియాస్ పేర్ల సమస్యను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించడం, పెండింగ్ కోర్టు, విజిలెన్స్ కేసులను సమీక్షి ంచడం, కొవిడ్ సమయంలో డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించే అంశాలను పరిశీలించాలని కోరినట్లు చెప్పారు. సింగరేణికి కొత్త బొగ్గు గనుల కేటాయింపు, జెన్‌కో-ట్రాన్స్‌కో బకాయిల చెల్లింపు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, గనుల్లో రక్షణ సామగ్రి, స్పేర్ పార్ట్స్ కొరత నివారణ వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ఎన్నికల హామీల అమలుకు కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరినట్లు ఎండీ రజాక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర, బ్రాంచ్ నాయకులు, కార్యదర్శులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీటీడీ కల్యాణ మండపం పునర్నిర్మాణం చేపట్టాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడును కోరారు. జిల్లా కేంద్రంలో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని, పాల్వంచ శ్రీనివాస కాలనీ గుట్టపై కొలువుదీరిన శ్రీనివాస వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కాకతీయుల కాలం నుంచి చారిత్రక ప్రాధాన్యం కలిగిన పాల్వంచ శ్రీనివాస వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ పనులకు కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలకు చెందిన దాతలు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని టీటీడీ ఛైర్మన్‌కు వివరించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై టీటీడీ ఛైర్మన్ స్పందించారు. ఈ కార్యక్రమంలో లగడపాటి రమేశ్ చంద్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం సంపూర్ణ ఉద్యోగ భద్రత ఈ యు ప్రధాన లక్ష్యం

### మధిరలో విజయోత్సవ ర్యాలీ,

మధిర, అక్టోబర్ 12 ప్రభాత వా ర్త

ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థను విలీనం చేయడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత సంక్షేమం పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎంప్లాయిస్ యూనియన్ పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘాల ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయం సాధించిన సందర్భంగా మధిర డిపో వద్ద విజయోత్స వ ర్యాలీ, విజయోత్స వ సభ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు హాజరై మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, మాస్టర్ పే స్కేల్ అమలు, పీఆర్సి పెండింగ్ సమస్యల పరిష్కారం, రిటైర్డ్






ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత మరియు కార్మికుల సంక్షేమం కోసం ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఎన్నికల్లో కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ విజయాన్ని కార్మికుల హక్కుల సాధనకు మరింత బలమైన పునాదిగా మలుచుకుంటామని తెలిపారు. ఈ విజయం ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు, ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటాలకు, కార్మికుల హక్కులు మరియు సంక్షేమం పట్ల యూనియన్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ విజయానికి తోడ్పాటు సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.వెంకటేశ్వర్లు షేక్ నాగుల్ మీరా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి సహాయ కార్యదర్శి రామచంద్ర రావు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి రామకృష్ణ సత్యనారాయణ హరికృష్ణ అబ్బాస్ మియా సాయికుమార్,రాధిక కృపా దేవి,శ్యాంబాబు, రామారావు మధిర డిపో ఎస్‌ఎంయు నాయకులు ఆర్ టీరావు ఎస్సీ ఎస్టి అసోసియేషన్ నాయకులు గోపాల్ రావు ఎలియాస్ ఎఐటియుసి నాయకులు వెంకటేశ్వరావు తదితరులు , కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్స వ ర్యాలీని, మహాసభను విజయవంతం చేశారు.




## వైరా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా వేమిరెడ్డి

మధిర అక్టోబర్ 12 ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైరా నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఇన్చార్జిగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమి రరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయుచున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి విజయం కై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ నియమించినారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి విజయం కోసం బాధ్యతాయుతంగా పని చేస్తానని తెలిపినారు. ప్రతి ఒక పట్టభద్రుడు తమ ఓటు నమోదు చేసుకొని ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు

# వైరా మున్సిపల్ సమగ్ర అభివృద్ధి నా ధ్యేయం

### ఎజెండాలోని 31 అంశాలు ఆమోదించిన సమావేశం

### పురపాలక సంఘం సాధారణ సమావేశంలో డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ

వైరా టౌన్ అక్టోబర్ 12 (ప్రభాతవార్త)

వైరా పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ మెరుగైన సేవలు అందించేందుకు పురపాలక అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైరా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి నా ధ్యేయం అని . కాపా చంద్రకళ స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా వైరా మున్సిపాలిటీ తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తాగునీరు, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు పట్టణ అభివృద్ధి పథంలో నడిపించడం వైరా పట్టణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని డాక్టర్ కాపచంద్రకళ మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏజెండాలోని 32 అంశాల్లో 31 సమావేశంలో ఆమోదించారు. అలాగే టేబుల్ ఏజండాగా ప్రవేశపెట్టిన నాలుగు అంశాలు మూడింటిని సమావేశం ఆమోదించింది. ఒక్కో వార్డుకు లక్షతో గ్రావెల్ తోలకంప్రతి వార్డు సమగ్ర అభివృద్ధికి గాంధీచౌక అభివృద్ధికి ప్రణాళిక స్వచ్ఛభారత్ ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కార్యక్రమం త్వరలో చేపడతామని. ఈ సందర్భంగా కాపా చంద్రకళ తెలిపారు. కౌన్సిలర్లు ఉండ్రు వరలక్ష్మి, నిమ్మ తోట శ్రావణి, పనితి సైదులు, ముళ్ళపాటి విజయలక్ష్మీ, చింతనిప్పు సులోచన, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, మునిసిపల్ మేనేజర్ సుధీర్ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కరువు మండలాల్లో బ్యాంకు రుణాలు వసూలు వాయిదా వేయాలి తెలంగాణ రైతు సంఘం



కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా లో ఎలినినో ప్రభావం తో అనేక మండలాల్లో కరువు పరిస్థితి నెలకొందని,కరువు మండలాల్లో బ్యాంకులు రైతులకు ఇచ్చిన వ్యవసాయ రుణాలు వసూలు వాయిదా వేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓ ఆదిత్య వెంకట్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కామేపల్లి మండలం, కారేపల్లి మండలాల్లో పదివేల ఎకరాల్లో వరి పంట సాగు చేయలేదు అని ,ఆ రెండు మండలాల్లో తోపాటు ఇతర మండలాల్లో పత్తి దిగుబడి తక్కువ ఉందని కొని చోట్ల పంటలు ఎండిపోయి నష్టం వాటిల్లిందని అని బ్యాంకులు రైతులకు ఇచ్చిన వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలు వసూలు వాయిదా వేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం దృష్ట్యా త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించండి

కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

ఎల్ నినో ప్రభావం దృష్ట్యా గ్రామాలలో త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు కోరారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం మండల స్థాయి అధికారులు,ఉద్యోగులు, ప్రజా





ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు. గ్రామాలలో నీటి పథకాలను శుద్ధి చేయాలని, క్లోరినేషన్ కార్యక్రమాలను చేపట్టాలని, సురక్షితమైన నీటిని ప్రజల కు సరఫరా చేయాలని కోరారు.వర్షాభావ పరిస్థితులు,ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని,ప్రతి నీటి బొట్టును ఆదా చేయాలని, కోరారు.ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి వేదికగా నిలిచే ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల స్థాయి అధికారులు విధిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా, ఏవో బి. తారా దేవి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. నాగులు, మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం ఏఈ ధరావత్ బాలాజీ, ఇంట్రా వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ ఈ ఎన్.శ్రీనివాసులు, స్థానిక లైన్మెన్ ముడిక శ్రీనివాస్, పిహెచ్ఎన్, టేకుల తండా సర్పంచ్ జర్పలా రెడ్డి, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవులు, ఐబి ఏఈ శ్యామ్, మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ పాపారావు, సెర్ప్ సీసీ బి.చైతన్య, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రఘునాథ్, ఆర్ అండ్ బి ఏ ఈ రాంబాబు, ఎం ఆర్ సి సి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాలను సందర్శించిన సండ్ర

పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవా ర్త



పెనుబల్లి మండలం వి.ఎం. బంజర్‌లోని పలు దేవాలయాలను సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ని శాలువాలతో సత్కరించి ఘనంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, సీనియర్ నాయకులు కోటగిరి సుధాకర్, బాబు తేజావత్, తావు నాయక్, గౌస్, సర్పంచ్ పాప, వంగ చిన్న పందు, రాజబాబు, వేముల బాబురావు, కోట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలి

**మణుగూరు ఏరియాలో పర్యటించిన**

**డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 12:**





సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్వీ సూర్యనారాయణ సోమవారం మణుగూరు ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. తొ లుత ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్ తో కలసి కేసీహెచ్‌పీ , పీకేఓసీ2 బొగ్గు బెంచ్, పీకేఓసీ4 కంటిన్యూయస్ మైనర్ ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా

కేసీహెచ్‌పీ సందర్శన సందర్భంగా బొగ్గు ప్రాసెసింగ్, క్రషర్ల పనితీరును పరిశీలించిన ఆయన, నిరంతరాయంగా క్రషర్లు పనిచేసేలా సకాలంలో మరమ్మతులు చేపట్టాలని అన్నారు. షెల్ పికింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా చూడాలని, బ్లాస్టింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి పెద్ద బొగ్గు పెళ్ళలు రాకుండా చూడాలని అన్నారు.

అనంతరం పీకేఓసీ2 బొగ్గు బెంచ్‌ను పరిశీలించి, రోజువారీ, నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. భారీ యంత్రాలు, షావెల్స్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, బాటమ్ బెంచ్‌లలో ఉన్న నీటిని డీవాటరింగ్ ద్వారా త్వరగా తొలగించాలని తెలిపారు. పీకేఓసీ4లో ఓవర్‌బర్డెన్ తొలగింపు, ఉత్పత్తి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రక్షణ, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్పాదకతను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీ ఎం దుర్గం రామచందర్, పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస చారి, ఏజీఎంలు సి.హెచ్. రాంబాబు, ఎస్. రమేశ్, ఏరియా ఇంజినీర్ వి. మధన్ నాయక్, డీజీఎం ఆర్.ఎస్. గౌడే, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ సౌరభ్ సుమన్, క్వాలిటీ హెచ్‌ఓడీ నాగరమేష్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిణి కే. స్వప్న, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ సాయిల సురేశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి: పాయం




**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 12:**

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో విఫలమైన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని పినపాక ఎమ్మెల్యే తెలంగాణ అసెంబ్లీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఆయన సోమవారం ఢిల్లీలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా పోరాటాలు కొనసాగిస్తుందని, ప్రజల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్న ట్లు తెలిపారు .

## ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో టేకు కలప మాయం..!

**కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవా ర్త**



కల్లూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఐదు టేకు చెట్లకు సంబంధించిన సుమారు రూ.2 లక్షల విలువైన కలప మాయమైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు 120 నుంచి 150 అడుగుల మేర కలప ఏమైందన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. నరికిన కలపను రహస్యంగా మారుమూల గ్రామపంచాయతీకి తరలించినట్లు వస్తున్న ఆరోపణలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ వ్యవహారంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా తమకు తెలియదని, ఫారెస్ట్ రేంజర్ తమ శాఖకు సంబంధం లేదని తెలిపినట్లు సమాచారం. అయితే, ఐదు టేకు చెట్లను నరికేందుకు అనుమతులు ఉన్నాయా? కలప తరలింపు వెనుక ఎవరున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. చట్టాలను ఉల్లంఘించే సామాన్యులపై చర్యలు తీసుకునే అధికారులు, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యత వహించరా? అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అనే ఆరోపణలపైనా స్పష్టత రావాల్సి ఉంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, కలప తరలింపు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక లారీల వల్ల దెబ్బతింటున్న పత్తి పంటలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 12:**

మణుగూరు మండలంలో ఇసుక లారీల వల్ల పత్తి పంటలు దెబ్బతింటున్నాయని, నీళ్లు చల్లిన తర్వాతే లారీలను అనుమతించాలని డిమాండ్ చేస్తూ స్థానిక రైతులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. మణుగూరు మండలంలోని కమలాపురం ఇసుక ర్యాంపు దారిలోని కట్టు మల్లారం, గనేబోయిన గుంపు వద్ద ఈ నిరసన చేపట్టారు.ఇసుక లారీల దుమ్ము వల్ల గిరిజన రైతుల పత్తి పంట నాశనమవుతోందని, అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో రోడ్డుపై నీళ్లు చల్లిన తర్వాతే లారీలను పంపాలని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, పోశం నరసింహారావు, వట్టం రాంబాబు, ఆడపా అప్పారావు, ఎడ్ల శ్రీను, రైతులు జగడి ప్రసాద్, వెంకటయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి ఇసుక ర్యాంపు లారీలను అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త అక్టోబర్ 12:**

మణుగూరులో సోమవారం మల్లెపల్లి ఇసుక ర్యాంపుకు వెళ్లే దారిపై ఇసుక లారీలను అడ్డుకొని బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మణుగూరులో పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న ఇసుక ర్యాంపుల వల్ల కొన్ని వందల లారీలు ప్రధాన రహదారులను ధ్వంసం చేస్తూ ప్రయాణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు వెళ్లే సమయంలో వచ్చే దుమ్ము, ధూళి వల్ల మణుగూరు ప్రజలు ఆస్తి, ఆరోగ్య నష్టంతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ఇసుక ర్యాంపుల ద్వారా కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న గుత్తేదారులు, కనీసం ప్రధాన రహదారిపై వాటర్ ట్యాంకర్లతో నీళ్లు కొట్టించకపోవడం ప్రజల ప్రాణాల పట్ల వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందని ధ్వజమెత్తారు. ఇసుక లారీల వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా అధికార పార్టీ పట్టించుకోవట్లేదని విమర్శించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇసుక ర్యాంపులకు బీఆర్‌ఎస్ పార్టీ తరఫున హెచ్చరిక జారీ చేశారు. లారీలు తిరిగే ప్రాంతంలో నిత్యం వాటర్ ట్యాంకర్లతో నీళ్లు కొట్టించాలని, ధ్వంసమైన రోడ్లను బాగు చేయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసనలు చేపట్టి, సంబంధిత ఇసుక ర్యాంపును ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, చెన్నకేశవులు, రామకోటి, జవీదు పాషా, మేకల రవి, యువజన అధ్యక్షుడు భోశెట్టి రవిప్రసాద్, జక్కం రంజిత్ పాల్గొన్నారు.






## పత్తి పంట కోత ప్రయోగాలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబరు 12:**

మణుగూరు మండలంలోని తోగ్గూడెం, గుట్టమల్లారం గ్రామాల్లో సోమవారం పత్తి పంటపై పంట కోత ప్రయోగాలు (సీసీఈ ) నిర్వహించారు. గణాంక అధికారి విజయలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాస్త్రీయ పద్ధతిలో దిగుబడిని అంచనా వేయడానికి, పంటల బీమా పరిహారాన్ని ఖరారు చేయడానికి ఈ ప్రయోగాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అలాగే రైతులకు నష్టపరిహారం అందజేయడంలోనూ, భవిష్యత్ వ్యవసాయ ప్రణాళికల రూపకల్పనలోనూ పంట కోత ప్రయోగాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కొమరం సైదులు, కొమరం మోతేరు, తెల్లం చిట్టిబాబు, కుర్సం సీతారాములు, రమణా రెడ్డి, కొంద్రు మల్లేష్, కొమరం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మత్తులు వెంటనే చేయాలి. బిఆర్ఎస్ మండల కమిటీ డిమాండ్.



**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 12.**

ఇసుక క్వారీల మూలంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మండల పరిధిలో భూపతిరావుపేట, దుగినేపల్లి ఇసుక క్వారీలను, రహదారులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ,మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు,సీనియర్ నాయకులు పోలిశెట్టి సత్తిబాబు,పిఏసిఎస్ అధ్యక్షులు రవివర్మ, కొండేరు రాము, రాయల సత్యనారాయణ, బెడద సురేందర్, బుల్లిబాబు,గుండం దామోదర్,శ్రీను, సర్వేశ్వరరావు, నర్సింహారావు, నరేష్‌రెడ్డి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి విస్తృత ప్రచారం కల్పించాలి

**ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**దమ్మపేట, రూరల్ అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.సోమవారం మండల అభివృద్ధి అధికారి (ఎండీఓ) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో మాట్లాడి, ప్రజావాణిలో ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు అందాయి, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా స్వీకరించి, వాటిపై తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి ఒక ముఖ్యమైన వేదిక అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, ప్రజావాణి నిర్వహించే తేదీ, సమయం, స్థలం వంటి వివరాలను ప్రజలకు చేరవేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ప్రజలకు ఎదురుకాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు తదితర అంశాలకు సంబంధించి ప్రజలు ఫిర్యాదులు సమర్పించే అవకాశం ఉన్నందున, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యాన్ని నివారిస్తూ బాధితులకు న్యాయం జరిగే ఆ చర్యలు చేపట్టాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి, మండల అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** 51వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల నేపథ్యంలో దేవాలయంలో ఉదయం నుండి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు వేదమంత్రోక్తారణల మధ్య ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలను తీసుకువచ్చి వాటిచుట్టూ ఆడి పాడారు. లలిత సహస్రపారాయణం, విశేష పూజా కార్యక్రమాలు జరిపారు. అదే విధంగా పట్టణంతో పాటు మండలంలో వివిధ మండపాల వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు.

## ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**దమ్మపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



అత్యంత పారదర్శకంగా స్వతంత్రంగా ఉండాల్సిన ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ తప్పుడు పద్ధతులు అవలంబించిన కారణంగా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెంటర్‌లో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని రాజ్యాంగం ప్రకారం ముగ్గురు కమిషనర్లు సమాన స్థాయి వారే అయినప్పటికీ ఇద్దరు కమిషనర్లు కాదన్నా విషయాలు పై జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలు చేస్తూ ముందుకు పోవడం నిరంకుశ చర్య అని దుయ్యబట్టారు. బిజెపి తన ఎజెండాలో భాగంగా తలకెత్తుకున్న మతాధారిత పౌరసత్వ బిల్లును తీసుకురావడానికి దొడ్డి దోవలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎంచుకున్నదని అన్నారు. జ్ఞానేష్ కుమార్ తక్షణమే ఆ పదవి నుంచి వైదొలగాలని ఎస్ ఐ ఆర్ ను రద్దు చేయాలని ఎన్నికల సంఘాన్ని సమూలంగా సంస్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, మురహరి రఘు, శేషుబాబు, కపులూరి రామకృష్ణ, చీకటి లక్ష్మీనారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లో సెక్యూరిటీ గార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**ఈ నెల 13, 14 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ**

**17న శారీరక పరీక్షలు**

**సత్తుపల్లిఅక్టోబరు 12 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది నియామకానికి లక్ష్మీ నరసింహ సెక్యూరిటీ ఏజెన్సీ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. సింగరేణి ఎస్ అండ్ పిసి శాఖ సమక్షంలో 20 మంది ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను ఎంపిక చేయనున్నట్లు తెలిపింది. ఈ నియామకాల్లో భూనిర్వాసితకుటుంబాలకు 50 శాతం, డిపెండెంట్లు, విశ్రాంత ఉద్యోగుల పిల్లలు, స్థానిక అర్హులకు మిగిలిన 50 శాతం అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొంది.పదో తరగతి ఉత్తీర్ణులై, 25 నుంచి 45 ఏళ్ల మధ్య వయసు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు కనీసం 5.3 అడుగుల ఎత్తు ఉండాలని, నిర్దేశించిన శారీరక ప్రమాణాలతోపాటు 1.6 కిలోమీటర్ల పరుగు పందెంలో అర్హత సాధించాల్సి ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు పదో తరగతి ధ్రువపత్రం, ఆధార్ కార్డు, భూనిర్వాసితులైతే సంబంధిత ధ్రువపత్రాల అసలు ప్రతులను సమర్పించాలనిసూచించారు. ఈ నెల 13, 14 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17న ఉదయం 6 గంటలకు శారీరక పరీక్షలు నిర్వహించి, అర్హులైన 20 మందిని ఎంపిక చేయనున్నట్లు లక్ష్మీ నరసింహ సెక్యూరిటీ ఏజెన్సీ ప్రతినిధి ప్రకటనలో వెల్లడించారు.

## ఆర్థిక భరోసా అందించిన పోస్టల్ శాఖ

**పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన ఉప్పు వెంకట నరసమ్మ గత నాలుగు సంవత్సరాలుగా పోస్టాఫీస్‌లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం కింద నెలకు రూ.670 చొప్పున ప్రీమియం చెల్లిస్తున్నారు. అయితే, దురదృష్టవశాత్తు ఆమె అకాల మరణం చెందడంతో, పోస్టల్ శాఖ నిబంధనల ప్రకారం ఆమెకు సంబంధించిన బీమా క్లెయిమ్ ప్రక్రియ పూర్తిచేశారు. ఈ క్రమంలో ఆమె చెల్లించిన మొత్తంతో పాటు బీమా క్లెయిమ్ కలిపి మొత్తం రూ.1,23,323 (ఒక లక్ష ఇరవై మూడు వేల మూడు వందల ఇరవై మూడు రూపాయలు) పోస్టల్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పెద్ద దొంతు మాధవ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా బయ్యన్నగూడెం పోస్ట్‌మాస్టర్ షేక్ ఆషిక్ మాట్లాడుతూ..గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ పొదుపు, బీమా పథకాల గురించి తెలుసుకోవాలని సూచించారు. తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తగిన బీమా పథకాలను ఎంపిక చేసుకోవాలని, పోస్టల్ శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో పోస్టల్ బీమా పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ ఘటన తెలియజేస్తోంది.

## దమ్మపేటలో భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

**గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం**

**దమ్మపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దమ్మపేటలోని దార మల్లికార్జునరావు ఇంటి వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు పవిత్రమైన 'గాయత్రీ దేవి' అలంకరణలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా చంద్రకళ సోలన సుభాషిని పూజను పురోహితుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సుమారు 15 మందికి పైగా ముత్తైదువులు (సువాసినులు) పాల్గొన్నారు.ఈ పూజా కార్యక్రమం ద్వారా భక్తులు అమ్మవారి కృపను కోరుకుంటూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దార మల్లికార్జునరావు, దారా రాణి, నరసింహారావు, భానుమతి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల ఎదుట గల షాప్‌ల తొలగింపునకు నోటీస్‌లు

**దమ్మపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**

పీఎం శ్రీ పాఠశాల ఎదుట డ్రైనేజీపై ఏర్పాటు చేసిన షాపులను వెంటనే తొలగించాలని పంచాయతీ అధికారులు దుకాణ దారులకు నోటీసులు జారీ చేశారు. పాఠశాల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఏర్పడుతోందని, దీంతో విద్యార్థినీ విద్యార్థుల చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ మురళి,



పాఠశాల ఎదుట ఉన్న షాపులను వెంటనే తొలగించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి దుర్గారావు షాపుల నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. నిర్ణీత సమయంలో షాపులను ఖాళీ చేయకపోతే 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకాలు కలగకుండా, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు సంబంధిత షాపులను తొలగించాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నోటీసులపై తక్షణమే స్పందించి షాపులను ఖాళీ చేయాలని సూచించారు.

# ప్రమాదకరంగా మారిన అధిక లోడుతో సుబాబుల్ లారీలు

## గ్రామాల మీదుగా యథేచ్ఛగా రవాణా!

**కారేపల్లి, అక్టోబర్ 12: ప్రభాతవార్త**

సింగరేణిమండలంలోని పలు గ్రామాల రహదారులపై అధిక లోడుతో సుబాబుల్ కర్రలను తరలిస్తున్న లారీలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు .లారీలపై పరిమితికి మించి ఎత్తుగా సుబ్బా కర్రలను లోడ్ చేసి రవాణా చేస్తుండటంతో గ్రామాల్లోని తీగలకు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా గ్రామాల్లోని ఇరుకైన రహదారులు, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగల వద్ద అధిక లోడుతో వెళ్లే లారీల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి. సుబాబుల్ కర్రలు విద్యుత్ తీగలకు తగిలితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతోపాటు, వాహనదారులు, రహదారిపై వెళ్లే ప్రజలు ప్రమాదాలకు . గ్రామీణ



ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో లారీల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా? గ్రామీణ ప్రాంతాల్లో రవాణా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధిక ఎత్తులో లోడింగ్ చేస్తూ విద్యుత్ తీగలకు ప్రమాదం కలిగించే పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు సూచిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలి విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా లోడింగ్ చేస్తున్న వాహనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామీణ రహదారులపై ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యుత్, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకముందే అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## నూతన జిమ్ ప్రారంభించిన వైస్ చైర్మన్ కట్టా సంతోష్



**వైరా టౌన్ అక్టోబర్ 12 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీ పరిధిలో మధిరరోడ్ లో గల కెనరా బ్యాంక్ పైన జిమ్ ను సోమవారం స్థానిక ఎస్సై పుష్పాల రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఎస్ఐ మాట్లాడుతూ యువత ఫిట్నెస్ ప్రేమికులు వినియోగించుకోవాలని మత్తువైపు వెళ్ళకుండా శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధిని పెంచుకోవాలని తెలియజేశారు. అనంతరం జిమ్ వ్యవస్థాపకులు చరణ్ తేజ్, శ్రీకాంత్ మాట్లాడుతూ. ఖమ్మం కు దీటుగా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మొదటి నెల ఆఫర్గా 1000 రూపాయలకు 800 రూపాయలు మాత్రమే ఫీజు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సదవకాశాన్ని మండల పరిధిలోని వివిధ గ్రామాల యువత అందరూ వినియోగించుకోవాలని కోరారు.

# స్వేచ్ఛ, సమానత్వం, భద్రత కోసం ఉద్యమిద్దాం

## ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**కారేపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త**

ఆడపిల్లల స్వేచ్ఛ, సమానత్వం, మహిళల భద్రత కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమిద్దామని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి పిలుపునిచ్చారు. సోమవారం మాణిక్యారంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఉద్యమ గీతాలకు మహిళలు ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఉమావతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించే పండుగ




అని అన్నారు. "ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. పెరగనిద్దాం" అనే నినాదంతో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలపై దాడులను అరికట్టేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని, మహిళల రక్షణకు ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలను ఓటు బ్యాంకుగా



ఉపయోగించుకోవడం కాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి రంగాల తో పాటు చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐద్వా నాయకురాళ్లు పోతర్ల సునీత, అజ్మీర జ్యోతి, బుసరాజు నాగమణి, మేకల స్వరూప, గడ్డిబోయిన సుభద్ర, రేపాకుల సుగుణమ్మ, సాయమ్మ, వీరమ్మ, పద్మ, రమ్య, సింధు, భవాని, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఏవో తారా దేవి జన్మదిన వేడుకలు

## రైతు వేదిక వద్ద మొక్కలు నాటిన ఏవో

**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు వేడుకలను పండుగ వాతావరణం లో నిర్వహించారు.జన్మదిన వేడుకలను పురస్కరించు కొని కామేపల్లి రైతు వేదిక వద్ద ఏవో మొక్కలు నాటారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఎంపీడీవో ధరావత్ సోంలాల్, సిడిపిఓ ఉమా, మండల పశువైద్యా ధికారి డాక్టర్ జి.నాగులు, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ట్రాన్స్ కో ఏ ఈ ఎన్.శ్రీనివాసులు, లైన్మెన్ ముడిక శ్రీనివాస్ శాలువా కప్పి అభినందించారు. ఆమె రైతులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ



ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, భూక్య శ్రీను నాయక్, గుగులోతు రవి, మేకల మల్లికార్జునరా వు, వార్డు సభ్యులు అజ్మీర అఖిల్, ఆళ్ల సురేష్, చిప్పలపల్లి రఘుపతి, శీలపాక శేషయ్య, రైతు నేస్తం అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్,రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం పునర్నిర్మాణానికి రూ.॥ లక్షల వితరణ



**కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కామేపల్లి లో పునర్నిర్మాణం చేస్తున్న శ్రీ గురుహరిహర మహా క్షేత్రం (శివాలయం) కు ఖమ్మం లో స్థిర నివాసం ఉంటున్న చిరునోముల నరసింహారావు పద్మావతి దంపతుల కుమారులు శ్రీనివాస్ రావు శ్రీదేవి లు 11 లక్షల రూపాయల విలువైన వస్తువులు,నగదు ను సోమవారం అందజేశా రు.దీంతో ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి అభినందనలు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీకి చెందిన గొట్టుపర్తి శివాజీ,దమ్మాల పాటి శివాజీ,మాజీ సర్పంచులు అజ్మీర హరి నాయక్, అజ్మీర రాందాస్ నాయక్, భక్త బృందానికి చెందిన కర్లపాటి రాజేంద్రప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

## 13 మందిపై పోలీసులకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు

**కొణిజర్ల అక్టోబర్ 12 ప్రభాత వార్త:**

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి రోడ్డు వెంట మృతి చెందిన సంఘటన పెద్ద మునగాల గ్రామ సమీపంలో చిన్నమునగా రహదారి పక్కన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... చిన్న మునగాల గ్రామానికి చెందిన మోదుగు వెంకటేశ్వ ర్లు (53) ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై టాబ్లెట్స్ కోసం కొణిజర్లకు వెళ్లి మందులు కొనుక్కొని తిరిగి ఇంటికి వస్తూ ఉండగా..తన భార్య నిర్మల ఫోన్ చేయగా వస్తున్నా పెద్దమునగాల వరకు వచ్చానని చెప్పిన భర్త ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో ఏం జరిగిందోనని ఆచూకి కోసం భార్య నిర్మల ,తన మరిది,బంధువుల సాయంతో రాత్రం తా రోడ్డు వెంట గాలించినా ఆచూకీ లభించలేదు. ఉదయం సమయంలో రోడ్డుపై వెళ్తున్న స్థానికుల రైతులు వెంకటేశ్వర్లు రోడ్డు పక్కన చనిపోయి పడి ఉండటానికి గమనించి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యు లకు, పోలీసు లకు సమాచారం అందించారు. తన తండ్రి మృతి పై అనుమానం ఉందని మృతుని తనయుడు సాయికుమార్ గ్రామానికి చెందిన 13 మందిపై ఫిర్యాదు చేశాడు. ఎస్సై జీ సూరజ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ముచ్చర్ల లో మంచినీటికి నూతన పైప్ లైన్

**లూసీ కామేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంచినీటి సరఫరా కొరకు నూతన పైప్ లైన్ నిర్మాణం చేయడం జరిగిందని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సోమవారం తెలిపారు.అదే విధంగా కమ్యూనిటీ సోక్ పీట్ ను కూడా నిర్మించడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ,గ్రామ పంచాయ తీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సానుకూల స్పందన

**ఐ ఎన్ టి యు సి,చర్చలతో**

**కీలకఅంశాలపైముందడుగు**

**ఏరియా ఉపాధ్యక్షుడు**

సత్తుపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త



ఐఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో,యాజమాన్యంతో వలు కీలక అంశాలపై చర్చించారని ఐ ఎన్ టి యు సి సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సోమవారం పత్రికలకు తెలిపారు.ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు.ప్రధానంగా 11 కీలక అంశాలపై చర్చలు జరిగాయని అన్నారు. అవిసింగరేణి లాభాల వాటా,మెడికల్ బోర్డులు,కార్మికుల సొంతింటి కల,పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపు, అటెండెన్స్ నేమ్స్ సమస్య, పెండింగ్ కోర్టు, విజిలెన్స్ కేసులు,కొత్త బొగ్గు గనుల కేటాయింపు, టీఎస్ జెన్కో, ట్రాన్స్కో బకాయిలు, సింగరేణి విస్తరణ,అధికారుల పిఆర్ పి, పై సమస్యలపై త్వరగా పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని కోటేశ్వరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, పిట్ సెక్రటరీలు సీతారామ రాజు, నగేష్, జగదీష్, ఇక్బాల్, కేదం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సంస్థ లాభాల్లో వాటాను ఇచ్చి తీరుతాం :ఎమ్మెల్యే

సత్తుపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త



సింగరేణి కార్మికులకు ప్రతి సంవత్సరం దసరా కానుకగా సంస్థలో వచ్చే లాభాల్లో భాగంగా వాటాను కార్మికుల ఖాతాల్లో జమ చేస్తూ వస్తున్నామని ఈ ఏడాది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో లేనందున వచ్చిన తర్వాత ఇచ్చి తీరతామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికుల సమస్యల గురించి పట్టించుకోలేదని ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన దగ్గర్నుంచి ప్రతి ఏట సింగరేణి లో వచ్చే లాభాల్లో దసరా కానుక ఇచ్చుకుంటూ వస్తున్నామని అదే ఆనవాయితీతో ఈ సంవత్సరం కూడా ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. 2024లో కాంట్రాక్ట్ కార్మికులకు 5,000 రూపాయలు, 2025 లో రూ 5,500 లు చొప్పున ఇవ్వటం జరిగిందని 2026 లో కూడా గతం కంటే మెరుగైన లాభాల వాటా అందించేందుకు ముఖ్యమంత్రి తో చర్చించి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో లేరని ఆయన హైదరాబాద్ వచ్చిన తర్వాత కార్మికులకు సంస్థలో వచ్చే లాభాల్లో వాటాలను ప్రకటించడం జరుగుతుందని కార్మికులు ఎవరు కూడా అపోహలో పడొద్దని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు హామీ ఇచ్చారు. అదేవిధంగా సింగరేణిలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా గతంలో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు నాణ్యత లేకుండా ఏర్పాటు చేయడం వల్ల అవి సక్రమంగా పనిచేయకుండా ఉన్నాయని విమర్శలు వస్తున్నాయని, ఈసారి గ్రామాల్లో ఆరో ప్లాంట్లు క్వాలిటీతో కూడుకున్న వాటిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి ప్రభావితగ్రామాల్లో ప్రజా అవసరాలకు కావలసినటువంటి పనులు కు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే సింగరేణి సంస్థనుకోరారు. సింగరేణిలో 136 మంది మారు పేర్లతో ఉన్న కార్మికుల విషయంలో కూడా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో మాట్లాడి వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న ఖమ్మం నలగొండ వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పోటీ చేస్తున్నందున ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు కోరారు. సత్తుపల్లి 100 పడకల హాస్పిటల్ లో సింగరేణి యాజమాన్యం నిధులు కేటాయించి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్గా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్ బాబు, ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు బి కోటేశ్వరావు, కౌన్సిలర్స్ మట్ట ప్రసాదు ,ఉప్పు నాగమణి, జగన్నాథం శీను, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# కార్పొరేట్ల సేవలో తరిస్తున్న పాలకులు

**కొద్ది మంది చేతుల్లోనే దేశ సంపద**

**దోపిడీకి గురవుతున్న కార్మికులు, రైతులు**

**సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేతలు**

**హన్మేష్, సూర్యం**

సత్తుపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త



కార్మికవర్గ నాయకత్వంలో జరిగే ప్రజా తిరుగుబాట్లు ద్వారా మాత్రమే వ్యవస్థలో సమూల మార్పులు వస్తాయని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హన్మేష్, కె .సూర్యంఅన్నారు.సత్తుపల్లిలో పార్టీ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, కె.కల్పన అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల రెండోరోజైనసోమవారంభారత విప్లవోద్యమానికి అవలంభించాల్సిన పంథా కార్యక్రమం జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు అంశాలపైఎం.హమ్మేష్,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టీయూసీఐ) రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యం ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసామ్రాజ్యవాదులతో జత కలిసి భారత గుత్త పెట్టుబడిదారీ వర్గం సహజ వనరులతో పాటు రైతులు,కార్మికుల శ్రమను నిలువునా దోపిడి చేస్తున్నారనిఅన్నారు.దేశంలో నానాటికిఅసమానతలు పెరిగిపోతున్నాయని, సంపద పిడికెడు మంది చేతుల్లో కేంద్రీకృతంఅవుతుందన్నారు.విద్యవైద్యంసామాన్యులకు అందుబాటులో లేదని, నిరుద్యోగం పెరిగిపోతుందని ఆరోపించారు. నేడు దేశంలో జరుగుతున్న జెన్ జీ ఉద్యమం యువతలోని అసంతృప్తికి అద్దం పడుతుందన్నారు. కార్మికులు,రైతులు పోరాడి సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కుతున్నారని, కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను చేస్తూ వారి సేవలో పాలకులు తరించిపోతున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆర్ ఎస్ ఎస్ ఎజెండాలో భాగంగా హిందూ రాజ్య స్థాపన కోసం లౌకిక రాజ్యాంగ విలువలకు పాతరేస్తోందనిఆరోపించారు.భారత పాలకులు అమెరికాసామ్రాజ్యవాదులతో వ్యూహాత్మక ఒప్పందాలు, వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటూ దేశ రైతాంగానికి,ప్రజలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడాలన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధోన్మా న్మాదంతో లాటిన్ అమెరికా, పశ్చిమాసియా దేశాల నేతలను హత్యలు ,కిడ్నాపులు చేస్తూ ఆయా దేశాల వనరుల దోపిడికి బాహాటంగా తెగబడుతుందన్నారు. రాష్ట్ర నాయకులు కె.రమ,కెచ్చలరంగారెడ్డి, గోకినేపల్లి వెంకటేశ్వరవు గుమ్మడి నరసయ్య,సీవై పుల్లయ్య,మనోహర్ రాజు, కూకలకుంట రవి, ఆవుల అశోక్ , ,అమర్లపూడి రాము, గోకినేపల్లి లలిత గంటా శ్రీను,అమర్లపూడి శరత్,కాటినేని శ్రీనివాసరావు నాగ ప్రసాద్, గంటావెంకట నరసమ్మ, తాటి రాజు,అలివేలు, తాటి దేవి, కృష్ణ వేణి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



పెనుబల్లిలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఉత్సవ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, చెక్కిరాల మోహన్ రావు, కోటగిరి సుధాకర్ బాబు, మందడపు అశోక్ కుమార్, సర్పంచ్ బానోతు పాప, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించండి

**బి కే యం యు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు**

సత్తుపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త

సత్తుపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో వ్యవసాయ కూలీలు పేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి వారికుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం సత్తుపల్లి తాసిల్దారుపున్నం సత్యనారాయణ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనులు లేక ఇతర ప్రాంతాలకు ఆటోల్లో వలసపోతున్నారని ఆటో ప్రమాదం జరిగి అనేకమంది ప్రాణాలుపోగొట్టుకుంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఏ గ్రామంలో ఉన్న కూలీలకు ఆ గ్రామంలోని ఉపాధి హామీ పనులు కల్పించి వారికుటుంబాలను ఆదుకోవాలని ఒక్కొక్క కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు పేదలకు ఇచ్చి పేదలను ఆదుకోవాలని ఆయన తాసిల్దార్ కు విన్నవించారు. వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నాయకులు రాజశేఖర్ ఒంటె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# దారి మళ్లుతున్న వంట గ్యాస్

**హోటళ్లలో దర్శనమిస్తున్న సబ్సిడీ గ్యాస్ బండలు**

**వినియోగదారులకు కుచ్చుటోపి**

**అధిక రేట్లకు అమ్ముతున్న అనధికార డీలర్లు**

**ఒక్కో సిలెండర్ వెయ్యి రూపాయల వసూళ్లు**

**నిబంధనలు విరుద్ధంగా గ్యాస్ పాయింట్ల నిర్వహణ**

**ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత..?**

**కన్నెత్తి చూడని రెవెన్యూ ఫైర్ సేఫ్టీ అధికారులు**

**సివిల్ సప్లై అధికారులు మేల్కోండి..**

**చర్ల,అక్టోబర్ 12,( ప్రభాతవార్త )**

గృహ వినియోగ దారులకు సక్రమంగా చెయ్యాల్సిన సబ్సిడీ వంట గ్యాస్ ను అనధికార డీలర్లు యదేచ్ఛగా దారిమళ్లిస్తున్నారు.హోటల్ నిర్వాహకులకు తినుబండార బడ్డీలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ చిన్న చిన్న హోటళ్లలో సబ్సిడీ గ్యాస్ బండలు దర్శనమిస్తున్నాయి.నిబంధనల ప్రకారం హోటల్ యజమానులు ఇతర అవసరాలకు ఉపయోగించే వ్యాపారులు కమర్షియల్ గ్యాస్ నే వినియోగించాలనే నిబంధనలు ఉన్నా ఇవి ఎక్కడ కనిపించడం లేదు.ఒక్కో సబ్సిడీ బండను అధిక రేట్లకు అనధికార డీలర్స్ హోటల్ నిర్వాహకులకు అమ్మి సొమ్ముచేసుకుంటున్నారు. ఒక్కో సబ్సిడీ గ్యాస్ బండపై 500 వందల నుండి 1000 రూపాయల వరకు వసూళ్లు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా వ్యాపారాలు సాగిస్తున్నారు.ప్రభుత్వం వంట గ్యాస్ ను ప్రజలకు సబ్సీడిపై అందిస్తుంది. సబ్సీడిని అసరాగా తీసుకున్న వ్యాపారులు వివిధ వ్యక్తుల పేర్లమీద బుకింగ్ చేసుకొని తమ అవసరాలు తీర్చుకుంటున్నారు.గత కొంతకాలంగా గ్యాస్ సరఫరా విషయంలో అనేక అడ్డంకులు ఎదురైయ్యాయి.అయినా కేంద్ర ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా వినియోగదారులకు సమస్యలు రాకుండా విరివిగా సరఫరా చేస్తుంది.ఇదే అదునుగా భావించిన అనధికార డీలర్లు వినియోగదారులను పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ వ్యాపారులకు సరఫరాకే మొగ్గు చూపుతున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి..





**గృహ కనెక్షన్లు 800ల పై మాటే..**

చర్ల మండలంలో వినియోగదారులు గృహ అవసరాలకు ఉపయోగించే ఇండేన్ హెచ్ పి గ్యాస్ కనెక్షన్లు 800లకు పైగా ఉండవచ్చు అనే అంచనా ఉంది.అధికారికంగా హెచ్.పి గ్యాస్ ఏజన్సీ భద్రాచలంలో ఉండగా ఇండేన్ గ్యాస్ ఏజన్సీ ములుగు జిల్లా వెంకటాపురంలో ఉంది.భద్రాచలం వెంకటాపురం ఏజన్సీల ద్వారా సబ్ పాయింట్లను బార్లా తెరిచిన బినామీ ఇష్టరీతిన వ్యవహరిస్తూ వినియోగదారుకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.గ్యాస్ గృహ సవసరాల నిమిత్తం సబ్ పాయింట్లకు వెళ్తే పలుమార్లు తిప్పించుకుంటున్నారని ఆరోపనలు ఉన్నాయి.అదే హోటల్ యజమానులకు బజ్జీల బండ్లు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులకు మాత్రం అడిగిన వెంటనే అధిక రేట్లకు గ్యాస్ ను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు..

**నిభంధనలకు విరుద్ధంగా గ్యాస్ నిల్వ పాయింట్లు**

మండలంలోని ఆర్.కొత్తగూడెం సత్యనారాయణపురం కలివేరు.పెదమిడిసిలేరు తేగడ చర్ల కొయ్యూరు తదితర ప్రాంతాలలో నిభందనలకు విరుద్ధంగా గ్యాస్ పాయింట్లను భార్ల తెరిచి అమ్మకాలు సాగిస్తున్నారు.గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు కాని సబ్ డీలర్లు కానీ గ్యాస్ పాయింట్లు ఏర్పాటు చెయ్యాలంటే అనేక నిభందనలు ఉన్నాయి.నివాస గృహల పక్కన గ్యాస్ ఏజన్సీ ( స్టాక్ )పాయింట్లు పెట్టరాదు.ఫైర్ రెవెన్యూ పోలీస్ అనుమతులు తప్పనిసరి ఇవేమి పట్టని సబ్ గ్యాస్ పాయింట్ల నిర్వాహకులు నివాస గృహల పక్కన ఇంటి పరిసరాల్లో ఇవి ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో ప్రమాధం పొంచిఉంది. ప్రమాధం జరగక ముందే సంభందిత అధికారులు మండలంలో అనధికారకంగా గ్యాస్ పాయింట్లు ఏర్పాటు చేసి ఇష్టరీతిన వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని వినియోగదారులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉంది..

# భద్రాద్రి రామాలయంలో ఆదిలక్ష్మి అలంకారం

**సిరిసంపదలు ప్రసాదించే తల్లి దివ్యమంగళ స్వరూపం**

**శరన్నవరాత్రుల్లో భక్తిభావంతో ప్రత్యేక పూజలు**

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త**



దక్షిణ అయోధ్యగా విరాజిల్లు తున్న భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. అష్టలక్ష్మల్లో ప్రథమ స్వరూపంగా భావించే ఆదిలక్ష్మి అమ్మవారు సిరిసంపదలు, సౌభాగ్యం, ఐశ్వర్యం ప్రసాదించే తల్లిగా భక్తులచే పూజలందుకుంటున్నారు. పుష్పాలంకరణలతో దివ్యమంగళ స్వరూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపారు. అమ్మవారి కరుణాకటాక్షాలు తమ కుటుంబాలపై ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. శరన్నవరాత్రుల పర్వదినాల్లో అమ్మ వారి వివిధ అలంకారాల దర్శనం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింప ుతోంది. అమ్మవారి దివ్యరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపా రవశ్యంలో మునిగిపోయారు. దసరా ఉత్సవాల సందర్భంగా భద్రాద్రి రామాలయం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది.

# బౌద్ధ ఉత్సవం కు వేళాయే...!

**ప్రపంచ శాంతి ర్యాలీకి ఏర్పాట్లు**

**నేడు బతుకమ్మలతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు**

**విదేశీయులు 15 మంది ప్రత్యేక పూజలు**

**నేలకొండపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం లోని దక్షిణ భారత దేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం వద్ద ఈనెల 13వ తేదీన బౌద్ధ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆధ్యాత్మిక శోభ ను సంతరించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ధమ్మ పద బుద్ధ విహార చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బౌద్ధ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ప్రపంచ శాంతి, మైత్రి, కరుణ నినాదంతో ఉత్సవం ను నిర్వహించేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు. థాయిలాండ్, కొలొంబోడియా, బర్మా దేశాల తో పాటు ఇండియా కు చెందిన బౌద్ధ భిక్షువులు మొత్తం 15 మంది ప్రపంచ శాంతి ర్యాలీ లో పాల్గొంటున్నారు. ఉదయం గంటలు 9.30 నిమిషాలకు స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ నుంచి బౌద్ధక్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. కాగా విదేశీయులకు తెలంగాణ సాంప్రదాయం కు ప్రతీకగా ఉన్న బతుకమ్మ లతో స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు బంతే సిద్ధా రక్కితా తెలిపారు. 9.30 కు ర్యాలీ, 10.30 లకు ప్రత్యేక పూజ కార్యక్రమం, 11.30 లకు వేదిక నుంచి ప్రవచనాలు, 11.50 సన్నదానం, 11.45 లకు ముగింపు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ర్యాలీ లో కింగ్ బుద్ధ హాలీవుడ్ సినిమా దర్శకుడు, నటుడు సత్యారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఉత్సవాల అనంతరం ప్రపంచ దేశాలలో బౌద్ధక్షేత్రం కు తగిన గుర్తింపు వస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉత్సవాలను నిర్వహించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి జిల్లా యంత్రాంగంకు బాధ్యతలు అప్పగించి బౌద్ధక్షేత్రంను సర్వసుందరంగా తీర్చి దిద్దేందుకు సహకరిస్తు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావులు స్వయంగా పర్యవేక్షించారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

**నిర్ణీత గడువులోగా దరఖాస్తుల పరిష్కారం ఐటీడీఏ పీఓ బి.రాహుల్**

**భద్రాచలం, అక్టోబరు 12(ప్రభాత వార్త):**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి అందేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశించారు. గిరిజన దర్బార్‌పై ఆదివాసీలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించారు. సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, గురుకులాల ఆర్సీవో అరుణకుమారి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మధుకర్ తదితరులతో కలిసి దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.

**భూ సమస్యలపై అధికంగా అర్జీలు**

గిరిజన దర్బార్‌లో పోడు భూముల పట్టాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, పట్టాల్లో పేర్ల మార్పులు, ఇతర భూ సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు అర్జీలు సమర్పించారు. వ్యవ సాయ అవసరాల కోసం విద్యుత్ కనెక్షన్లు, బోర్లు, మోటార్లు మంజూరు చేయాలని, గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరా రు. సోలార్ పథకం ద్వారా బోరుబావులకు విద్యుత్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

చేపల సొసైటీల ఏర్పాటు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధిని మెరుగుపరచుకునేందుకు శిక్షణ, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఆర్థిక సహాయం, ఉన్నత చదువుల కోసం ఆర్థిక తోడ్పాటు అందించాలని పలువురు దరఖాస్తు చేసుకున్నారు. వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి కూడా అర్జీలు సమర్పించారు.

**అర్హులకు విడతల వారీగా పథకాలు**

గిరిజన దర్బార్‌లో స్వీకరించిన అన్ని అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటిని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పీఓ రాహుల్ తెలిపారు. అర్హతలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పీవీజీ అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్, మేనేజర్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, సిబ్బంది నాగేశ్వరరావు, నరేందర్, హరిత, విజయ్, జోగారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా సీతారామ గోదావరి జలాలు

**నూతన మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 12,**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ప్రాంతంలో పత్తి కొనుగోళ్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీటి ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండకపోవడంతో పాటు చెరువుల్లోనూ నీరు లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా మంత్రులతో మాట్లాడి, సీతారామ కాల్వ ద్వారా ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చేందుకు కృషి చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. వైరా, కొణిజర్ల ప్రాంతాల్లోని చెరువులను గోదావరి జలాలతో నింపినట్లు తెలిపారు. జూలూరుపాడు మండలంలోని కాకర్ల ఎర్రచెరువును ఇప్పటికే గోదావరి జలాలతో నింపామని, ప్రస్తుతం పాపకొల్లు శనగచెరువుకు గోదావరి జలాలను విడుదల చేస్తున్నామని చెప్పారు. త్వరలో దండాల చెరువుతో పాటు మండలంలోని ఇతర చెరువులను కూడా గోదావరి జలాలతో నింపేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

**రైతుల సంక్షేమమే లక్ష్యం**

వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని గతంలో ఇచ్చిన హామీ మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన యార్డులో ప్రస్తుతం పత్తి కొనుగోళ్లను ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్ యార్డులో రైతులు, వ్యాపారులు, హమాలీలు సమన్వయంతో పనిచేస్తూ మార్కెట్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. అంతేకాకుండా నిరుపేద కుటుంబాలకు చెందిన హమాలీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు మద్దతుగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటీ కార్యదర్శి నిర్మల, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధుసూదన్ రావు, రామిశెట్టి రాంబాబు, అల్లాడి నరసింహారావు, నర్వనేని పుల్లారావు, మున్న రంగారావు, దుద్దుకూరు సుమంత్, వేల్పుల నరసింహారావు, గోపు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరరావు, జోగారావు, పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు వ్యాపారులు షేక్ అన్వర్, పెండ్యాల రాము, కడియాల శ్రీనివాసరావు, తొండపు నవీన్, పలు వ్యాపారులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్

**యాసంగిలో వరి వద్దు పప్పు నూనెగింజల సాగు చేయండి**

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



ఎల్‌నినో ప్రభావంతో రాబోయే యాసంగి సీజన్‌లో వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. సోమవారం నిర్వహించిన రైతు నేస్తం 110వ ఎపిసోడ్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన రైతులకు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ములకలపల్లి మండలంలోని పుసుగూడెం, జగన్నాథపురం రైతు వేదికల నుంచి నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్‌తో పాటు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గే అవకాశం ఉందని అధికారులు వివరించారు. జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేకపోవడంతో యాసంగిలో సాగునీటి ఎద్దడి తీవ్రతరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వం ముందుగానే అప్రమత్తమై రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యాసంగిలో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీలు అందిస్తామని వెల్లడించారు. రైతులు తమ పొలాల్లో భూగర్భ జలాల లభ్యత, సాగునీటి వసతులను పరిశీలించుకుని వాటికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని, నీటిని పొదుపు చేసేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్, మండల వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు, తహసీల్దార్ స్వాతిబిందు, జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్, రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ, వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## రాచన్నగూడెం పంచాయతీ సమస్యలపై వినతి

**కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం**

**అందజేసిన సర్పంచ్ మడకం విజయ**

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



రాచన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మడకం విజయ జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కోరారు. సోమవారం ములకలపల్లి మండలం జగన్నాథపురం రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్‌కు ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీకి రావాల్సిన నిధులు సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయాయని తెలిపారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి

**ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ముదిగొండ ప్రశాంత్ డిమాండ్**

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**



ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగిస్తున్నారంటూ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ముదిగొండ ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు యువత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శనగవరపు సంజయ్, కత్తి దాను, వంశీ, మనోజ్, శేఖర్, జీవన్, సాంబ, సదాశివ, దీపక్, శరత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లీటర్ల గుడుంబా సారాతో వ్యక్తి అరెస్ట్.

**పాల్వంచ, అక్టోబర్ 12 , ప్రభాత వార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కొత్త సూరారం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు సోమవారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో గుడుంబా సారా తరలిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పాల్వంచ ఎక్సైజ్ సీఐ అశోక్ ఆధ్వర్యంలో అధికారులు మాటు వేసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొత్త సూరారం నుంచి పాత సూరారంకు గిరి 28 డీ 1457 నంబరు గల టీవీఎస్ ఎక్సెల్100 ద్విచక్ర వాహనంపై నాలుగు లీటర్ల గుడుంబా సారాను తరలిస్తున్న భూక్య బొజ్జ (65) ను పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి నాలుగు లీటర్ల గుడుంబా సారాను స్వాధీనం చేసుకుని, ద్విచక్ర వాహనాన్ని కూడా సీజ్ చేసినట్లు సమాచారం. అనంతరం నిందితుడిని పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి, ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 12)**

దుమ్ముగూడెం సెర్ప్ కార్యాలయంలో ఐ టి సి ఎం ఎస్ కె మైరాడ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యత అంశంపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ శిక్షణలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యత పొదుపు ఆర్థిక నిర్వహణ బీమా పెన్షన్ పథకాల ప్రయోజనాలు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి సంస్థ ప్రతినిధులు శ్రీరామ్ సిరాజుద్దీన్ మహిళలకు అవగాహన కల్పించారుఎంపీడీవో వివేక్ రామ్ మాట్లాడుతూ ప్రతి మహిళకు ఆర్థిక అక్షరాస్యతపై సరైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని తెలిపారు ఆర్థిక విషయాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవచ్చని ఆయన తెలిపారుఏపిఎం జగదీష్ మాట్లాడుతూ ఐ టి సి ఎం ఎస్ కె మైరాడ సంస్థ వారు మహిళలకు ఎంతో విలువైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నాయని ప్రతి స్వయం సహాయక సంఘంలోని మహిళలు ఈ శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మహిళలకు ఉపయోగకరమైన శిక్షణ అందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో డిటి భరణి బాబు సి సిలు ఓ బి లు మైరాడ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు



# సర్పంచ్ అవినీతిపై విచారణ జరపాలి

**ప్రజావాణిలో కలెక్టర్ కార్యాలయంలో**

**ఫిర్యాదు చేసిన ఉప సర్పంచ్ వార్డు సభ్యులు**

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 12)**



దుమ్ముగూడెం మండలం నారాయణరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి వివిధ అక్రమాలకు పాల్పడుతున్నాడనీ సమగ్ర విచారణ జరిపి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ నూప రాధా పలువురు వార్డు సభ్యులు గ్రామస్థులు కలసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల్లో అనేక అవకతవకలకు పాల్పడుతూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు గ్రామంలో గ్రామసభలు నిర్వహించకుండా ఎలాంటి పాలకవర్గ తీర్మానాలు లేకుండా పంచాయతీ రికార్డులను ఎవరికీ చూపించకుండా ఏకపక్షంగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు పంచాయతీకి సంబంధించిన విషయాలపై ఉప సర్పంచ్‌కు గానీ వార్డు సభ్యులకు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని గ్రామ పంచాయతీ నిధులను అక్రమంగా డ్రా చేస్తూ సొంతానికి వాడుకుంటున్నారని ఆరోపించారు పంచాయతీ పరిధిలో చేపట్టిన 24 బిల్స్ లో 22 బిల్లు ఉప సర్పంచ్ కీ తెలియకుండా డ్రా చేసారని ఉప సర్పంచ్ మోర్ స్టాంప్ 8నెలలు అయినా ఇంకా తనకి స్టాంప్ ఇవ్వక పోవడం ఏంటని ఉపసర్పంచ్ రాధ ప్రశ్నించారు వెంటనే అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి సర్పంచ్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు వినతిపత్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ పంచాయతీ హై హై హై కార్యాలయంలో కూడా అందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూప రాధ పంచాయతీ వార్డు సభ్యులు సీతమ్మ ముగరాజు శ్యామల కొమరం జంపన్న ఉబ్బ నాగమణి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

**ఆరోపణలు ఖండించిన సర్పంచ్ ఆదినారాయణ**

నారాయణరావుపేట సర్పంచ్ పై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం నిరాధారం అని నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ సోమవారం ఖండించారు నారాయణరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పై కొందరు వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారని తెలిసిందనీ అందులో ఉన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, కక్షపూరితమైనవిఅని ఆయన ఖండించారునిధుల దుర్వినియోగం అబద్ధమని ఆయన అన్నారు గ్రామ పంచాయతీలో జరిగే ప్రతి బిల్లు ఆన్లైన్ లో ఉంటుంది ఒక్కడి సంతకంతో ఒక్క రూపాయి కూడా డ్రా కాదు ప్రతి చెక్కు పై సర్పంచ్ ఉప సర్పంచ్ ఇద్దరి జాయింట్ సంతకం ఉంటుంది 24 బిల్లుల్లో 22 బిల్లులు దొంగచాటుగా డ్రా చేశానని అనడం హాస్యాస్పదం ఆ బిల్లులన్నీ పంచాయతీ రికార్డుల్లో సెక్రెటరీ లాగిన్ లో ఉన్నాయి కావాలంటే ఎవరైనా ఆడిట్ చేసుకోవచ్చుని సర్పంచ్ తెలిపారు గ్రామసభలు తీర్మానాలు లేకుండా పనులు చేశాననడం సరికాదని ప్రతి నెలా తీర్మాన పుస్తకంలో వార్డు సభ్యులందరి సమక్షంలోనే తీర్మానాలు రాస్తున్నాము వాటిపై వారి సంతకాలు కూడా ఉన్నాయని సర్పంచి తెలిపారు ఉప సర్పంచ్ స్టాంప్ విషయం ఉప సర్పంచ్ కి స్టాంప్ ఇవ్వలేదని అనడం పూర్తిగా అబద్ధం చట్ట ప్రకారం ఉప సర్పంచ్ కి సొంత స్టాంప్ ఉండదు సర్పంచ్ లేనప్పుడు మాత్రమే ఆయన ఇన్చార్జ్ గా వ్యవహరిస్తారు గ్రామంలో విభేదాలు సృష్టించాలనే ఇలా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు నాపై కావాలని కొందరు రాజకీయ కక్షతో ఇలాంటి అసత్య ప్రచారం చేస్తున్నారు నా హయాంలో గ్రామంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగింది ప్రజలే దీనికి సాక్ష్యం జిల్లా కలెక్టర్ డిపిఓ క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తే నిజాలు బయటకు వస్తాయనీ విచారణకు నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆదినారాయణ అధికారులకు విజ్ఞప్తి చేశారు

# గుడుంబా గుట్టు ఇస్తున్నాడన్న నేపంతో యువకుడు పై దాడి

**అవమానంగా భావించి అందరి ముందే**

**గడ్డి మందు తాగి చావుతో**

**పోరాడుతున్న శశాంక్**

**పోలీసుల సహకారంతో శశాంకును**

**ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**ఆత్మహత్యకు కారణాలను రికార్డ్**

**చేసుకున్న పోలీసులు**

**పలువురు పేర్లు పోలీసులకు తెలిపినట్టు**

**శశాంక్ ప్రభాతవార్త ప్రతినిధితో వెల్లడి**

**మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం**

**ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన వైద్యులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త**



చంద్రుగొండ మండలం లోని గుడుంబా కాస్తున్న నిర్వాహకులు ఆడ మగ అని తేడా లేకుండా... వీధి రౌడీల్ల ..... మారి గుడుంబా గుట్టును అధికారుల కు చేరవేస్తున్నాడు అన్న నేపముతో ఓ యువకుడి పై సోమవారం దాడి చేసిన ఘటన మండలంలోని చోటు చేసుకున్నది వివరాల్లోనికి వెళితే....చంద్రుగొండ మండలంలోని మళ్లీ గుడుంబా వేరులై పారుతుంది మండలంలోని ఒకటి రెండు గ్రామాలు మినహా అన్ని గ్రామాలలోనే యదేచ్ఛగా గుడుంబా కాస్తూ విక్రయాలు చేస్తున్నారు మరి ముఖ్యముగా మండలంలోని గిరిజన గ్రామాలు అయిన తండాలలో రాత్రి పగలు అని తేడా లేకుండా ఇండ్లనే భట్టీలుగా మార్చేస్తున్నారు అందులోని భాగంగానే చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ పంచాయతీ, తండ లోని గతంలో గుడుంబా కాస్తున్న అందరూ మళ్లీ గుడుంబా కాస్తూ అదే గ్రామంలో తోపాటు వివిధ గ్రామాలకు తరలిస్తూ యదేచ్ఛగా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది దీనికి తోడు ఆ గ్రామంలోని గంజాయితోపాటు మత్తు పదార్థమైన కొకేన్ లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు.గంజాయి మరియు కోకేను....ఖరీదు కావడంతో గ్రామంలో దొరికే గుడుంబావైపు మొగ్గుచూపుతు రాత్రి పగలు అని తేడా లేకుండా గుడుంబాని సేవిస్తూ తమ కుటుంబాలను సర్వనాశనం చేస్తున్న క్రమంలో అదే గ్రామంలో తేజవత్ శశాంక్ అనే యువకుడు గ్రామంలోనే గుడుంబా గుట్టంతా అధికారులకు చేరవేస్తున్నాడు అన్న నేపముతో గత కొన్ని రోజుల క్రితం గ్రామంలోని ఘర్షణ జరగడంతో శశాంక్ అప్పట్లోనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ జరిపించి సర్ది చెప్పగా కొద్ది రోజుల అనంతరం అనగా సోమవారం కూడా మళ్లీ అదే తరహాలో గ్రామంలో గుడుంబా గుట్టును అధికారు లకు చేరవేస్తున్నాడు అన్న అనుమానంతో గుడుంబా నిర్వాహకులు కొందరు బరితెగించి శశాంకును గ్రామంలోని నడిరోడ్డుపై చుట్టుముట్టి నెట్టుకుంటూ కొందరు దాడి చేయగా తనపై జరిగిన అన్యాయాన్ని గ్రామ పెద్ద మరియు సర్పంచ్ ఇంటికి వెళ్లి తన పై దాడి చేసినారంటూ తెలపగా ఆయన కూడా దాడి చేసిన వారికే మద్దతు పలకడంతో మనస్థాపానికి గురైన శశాంక్ అందరి ముందే గడ్డి మందు తాగడంతో ఆందోళన చెందిన పలువురు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అత్యవసర వైద్య సేవలు అందించిన వైద్యులు తాగింది గడ్డి మందు కావడంతో చాలా ప్రమాదకరమైనది కావున మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించే క్రమంలో పోలీసులు ఆస్పత్రికి చేరుకొని తను ఆత్మహత్య చేసుకునేందుకు కారణాలను శశాంక్ ను అడిగి తెలుసుకున్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని గ్రామం లోని రోడ్డుపై పలువురు మహిళలతో పాటు పురుషులు తనపై దాడి చేశారని దాన్ని అవమానంగా భావించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం వెంటనే 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదే



విషయంపై శశాంక్ తో ప్రభాతవార్త ప్రతినిధి మాట్లాడగా తను ఆత్మహత్య యత్నం చేయటానికి ముఖ్య కారణం తనను రోడ్డుపై అన్యాయంగా కొట్టడం తో పాటు అన్యాయం జరిగిందని సర్పంచి ఇంటికి వెళ్తే తను కూడా సహాయం చేయకపోగా వారికే సహకరించడంతో మనస్థాపం చెంది గడ్డి మందు తాగినట్లు తెలిపారు.ఇదే విషయంపై స్థానిక పోలీసులు వివరణ కోరగా తిప్పనపల్లి తండా కు చెందిన తేజావత్ శశాంక్ అనే యువకుడు పై అదే గ్రామంలో కొందరు దాడి చేయగా అవమానంగా భావించిన శశాంక్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాడుపడినట్లు తెలిపారు శశాంక్ ఫిర్యాదు చేస్తే బాధ్యులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీలో జరిగిన ఘర్షణపై గ్రామపంచాయతీ సర్పంచ్ ని వివరణ కోరే అందుకు సంప్రదించగా స్పందించలేదు

# ప్రజావాణికి 16 వినతులు

**భూ సమస్యలపైనే అధికంగా దరఖాస్తులు**

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:**




ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 వినతిపత్రాలు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 15, గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి ఒక వినతిపత్రం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీఓ రమేష్‌బాబు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వినతుల్లో అధికంగా భూముల సర్వే, పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి. సత్యనారాయణ, ఎఫ్ఆర్ఓ జి. సువర్చల, ఏపీఎం కె. రాంకుమార్, ఇరిగేషన్ ఏఈఈ జి. రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ బి. శ్రీకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి. సామ్రాజ్యం, హౌసింగ్ ఏఈ కె. సాహిత్య, ఏఈఈ జి. శ్రీధర్, ఎలక్ట్రికల్ సబ్ ఇంజినీర్ శ్రీను, ఆర్ఐ ఎస్. రాంబాబు, ఉద్యానవన శాఖ అధికారి జి. దేవిప్రసాద్,ఏపీఓ హుస్సేన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పని కోసం వచ్చి అనంతలోకాలకు.. ..

**ఒడిశా మహిళ పురుగుల మందు తాగి మృతి**

**ములకలపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రం నుంచి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్న ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.మండలంలోని గండిప్రోలు శివారులో ఉన్న ఓ కార్పొరేట్ వ్యవసాయ క్షేత్రంలో పని చేసేందుకు ఒడిశా రాష్ట్రానికి చెందిన పూజారి సోని (31) మూడు నెలల క్రితం వచ్చారు. ఈ క్రమంలో ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. గమనించిన తోటి కార్మికులు వెంటనే ఆమెను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది.మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యజమానులు-వర్కర్ల సఖ్యతతోనే హోటల్ రంగం అభివృద్ధి

**సామరస్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి:**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**పాల్వంచ, అక్టోబర్ 12,ప్రభాత వార్త :**



హోటల్ రంగంలో యజమానులు, కార్మికుల మధ్య పరస్పర అవగాహన, సఖ్యతే పరిశ్రమ అభివృద్ధికి మూలాధారమని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక హోటల్ యాజమాన్యాలు, కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం పాల్వంచలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల శ్రమ, యజమానుల పాత్ర రెండూ సమాన ప్రాధాన్యత కలిగినవేనని, ఇరువర్గాలు ఒకే కుటుంబ సభ్యుల్లా పరస్పర గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాణ్యమైన ఆహార సేవలను అందించడంలో పాల్వంచకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఫుడ్ ఇండస్ట్రీ వందలాది మందికి ఉపాధి కల్పించడంతో పాటు ఉద్యోగులు, కుటుంబాలకు సమయాన్ని ఆదా చేస్తోందన్నారు. ఈ రంగానికి ఎలాంటి ఆటంకాలు ఏర్పడినా పాల్వంచ ప్రాంతానికే నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. పనిచేసే చోట తలెత్తే విభేదాలను సామరస్యపూర్వకంగా అంతర్గతంగానే పరిష్కరించుకోవాలని, మూడో పక్షం జోక్యానికి అవకాశం ఇవ్వొద్దని సూచించారు. బయటి వ్యక్తుల ప్రమేయంతో అపోహలు సృష్టించి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను అప్రమత్తంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సీపీఎం జిల్లా నాయకులు దొడ్డ రవి, సొసైటీ వైస్ చైర్మన్ కంపల్లి కనకేష్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకుడు సాదం రామకృష్ణ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, భద్రాచలం హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మినీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ జిందా, వాసు రాజు తదితరులు మాట్లాడుతూ కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వ్యాపారాలు సజావుగా కొనసాగేలా అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. హోటల్స్ యాజమాన్యాలు-కార్మికుల సంఘం అధ్యక్షుడు వీసంశెట్టి విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, సీపీఎం నాయకుడు కె. సత్య, హోటల్ యజమానుల సంఘం నాయకులు గడపల్లి వీరభద్రరావు, పోపుల నాగేశ్వరరావు, శ్రీను, ఎండీ కాజా, ఎస్.ఆర్. రెడ్డి, సంక్రాంతి రవి, కృష్ణ, నాగవేణి, అలాగే హోటల్ కార్మికులు వెంకటేశ్వర్లు, రమేష్, శ్రీనివాస్, కాసింబి, శశి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**వైభవంగా కలెక్టరేట్ లో ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు.**

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 12: 8(ప్రభాతవార్త)**

తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లో మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి అదనపు కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ కు రూ. 5 వేల కోట్లు కేటాయించాలి

**మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలి**

**ఖమ్మం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర..**

**వైభవంగా జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ప్రమాణ స్వీకారం..**

**ఖమ్మం అర్బన్ , అక్టోబర్12(ప్రభాత వార్త )**



తెలంగాణ మున్నూరు కాపు కార్పొరేషన్ కు బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించాలని రాజ్యసభ ఎంపీ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో ఈ నిధులు కేటాయిస్తే మున్నూరు కాపు యువత, మహిళ, నిరుపేద రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. సోమవారం ఖమ్మం మున్నూరు కాపు హాస్టల్ భవనంలో జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపు సంఘంలో తాను మొదటి నుండి ఎన్నికలకు దూరమని.. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారా మన ఐక్యతను నిరూపించుకోవాలనే ఆలోచనతో పనిచేస్తానని అన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాకు చెందిన అన్ని రాజకీయ పార్టీల్లోని మున్నూరు కాపు సంఘం నాయకుల సమక్షంలో పార్టీలకు అతీతంగా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని గుర్తు చేశారు. మున్నూరు కాపు కులంలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీసీలలో మున్నూరు కాపుల జనాభా అత్యధికమని గతంలో వి హనుమంతరావు, డి. శ్రీనివాస్, కేశవరావు, పొన్నాల లక్ష్మయ్య లాంటివారు సీఎం పదవి పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా చివరి నిమిషంలో చేజారిందని అన్నారు. మున్నూరు కాపులు అన్ని పార్టీలలో ఉండాలని కానీ సరైన సమయంలో ఐక్యత చూపాలని అన్నారు. ఇప్పటివరకు తాను మనం కులానికి చాలా తక్కువగా చేశామని ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు. మొదట ఇంట గెలిచి రచ్చ గెలవాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మనం ఎదిగే క్రమంలో స్థానికంగా ఉన్న కులంలో మంచి పేరు సంపాదించి సేవ చేయాలన్నారు. 56!! ఉన్న బీసీలను కలుపుకొని వెళ్ళినప్పుడు రాజ్యాధికారం దక్కుతుందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా రాష్ట్ర మంత్రివర్గంలో మొదటిసారి మున్నూరు కాపులకు స్థానం దక్కకపోవడం బాధాకరమన్నారు. ఖమ్మంలో మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ అభివృద్ధికి, సంఘం మాజీ అధ్యక్షులు మేకల సంగయ్య విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. హైదరాబాదులో వివిధ గ్రూప్ లు, సంఘాలుగా ఉన్న సంఘాన్ని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించడంతో ప్రభుత్వం కోట్లది రూపాయల ఐదు ఎకరాల భూమి ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు రూ. 150 కోట్ల నిధులతో భవన నిర్మాణానికి పునాదులు పడ్డాయి అన్నారు. ముఖ్యంగా జనాభాలో సగం బాగా ఉన్న మహిళలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని రాజకీయాలలో రాణించాలన్నారు. యువత వ్యాపారంలో రాణిస్తూ ఐక్యంగా ఉంటూ కుల సేవ చేయాలన్నారు యువత తలుచుకుంటే సాధించలేనిది లేదన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తాము ఎంచుకున్న రంగాల వైపు ముందుకు పోవాలన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. మున్నూరుకాపు నూతన కమిటీ కి అడ్డంకులు ఎదురైన సమిష్టిగా నిర్ణయం తీసుకుని, రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో నిర్ణయం తీసుకుని ఎన్నుకోవడం జరిగిందన్నారు .కొందరూ అసంతృప్తిగా ఉన్నప్పటికీ వారిని కూడా కలుపుకుని వెళ్లేందుకు ఐక్యతతో ముందుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఢిల్లీలో ప్రమాణ స్వీకారం స్వీకారానికిమున్నూరుకాపు కులానికి చెందిన 560 మందిని విమానం ఎక్కించుకుని తీసుకెళ్ళానంటే... నాకు నా కులంపై ఉన్న అభిమానం ఏంటో గుర్తెరగలని రవిచంద్ర గుర్తు చేశారు. విద్య, ఆర్థికంగా వెనుకబడినిరుపేద మున్నూరుకాపు కుల ప్రజలకు చేయుతను ఇస్తూ...వారి అభివృద్ధికి తోడ్పాటు ను అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన జిల్లా కమిటీని రవిచంద్ర శాలువతో సత్కరించి నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేంద్రం, నాయకులు మడూరి పూర్ణ, మెంతుల శ్రీశైలం, తోట రామారావు, తోట రమేష్, పగడాల మంజుల, తోట సుజలా రాణి, హారిక నాయుడు, పారా ఉదయ్ కుమార్, మేకల శ్రీనివాసరావు, మేకల నాగేందర్, మిర్యాల రామకృష్ణ, లక్కినేని రఘు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ, కనకం జనార్ధన్, మేకల బిక్షమయ్య, పసుపులేటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ఖమ్మం పట్టణం సహాయ కార్యదర్శిగా మేడి పవన్ కుమార్

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 12(ప్రభాత వార్త )**



ఖమ్మం పట్టణ మున్నూరుకాపు సహాయ కార్యదర్శిగా మామిళ్ళగూడెం 49వ డివిజన్ కు చెందిన మేడి పవన్ కుమార్ ను మున్నూరుకాపు జిల్లా కమిటీ ఎంపిక చేసింది.. ఈరోజు ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు హాస్టల్ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం, మరియు జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్లమెటరీ పార్టీ నేత శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారి చేతుల మీదుగా పట్టణ సహాయ కార్యదర్శిగా ఎంపికైన శ్రీ మేడి పవన్ కుమార్ సన్మానిస్తు ప్రశంస పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా మేడి పవన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను తనకు అప్పగించినందుకుగాను రాష్ట్ర, జిల్లా మునూరుకాపు నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.. తాను సంఘ అభివృద్ధి కోసం శక్తివంచను లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా మేడి పవన్ కుమార్ తెలియజేశారు.. మున్నూరు కాపులంతా సంఘటితంగా ఉండి తమ సమస్యల సాధన కోసం అనునిత్యం పోరాడాలని మేడి పవన్ కుమార్ పిలుపునిచ్చారు.

# మండల ప్రజావాణి కి 13 ఫిర్యాదులు

**నెల్లికుదురు అక్టోబర్ 12 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి వివిధ సమస్యలపై 13 ఫిర్యాదులు వచ్చినట్లు స్థానిక ఎంపీడీవో సింగారపు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు శాఖల వారిగా వ్యవసాయం 02, విద్యుత్తు02, రెవెన్యూ 03, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ 01, ఇరిగేషన్ 01, హౌసింగ్ 03, ట్రైబల్ వెల్ఫేర్ 01, చొప్పున మొత్తం 13 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు వీలైనంత తొందరగా ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులను పరిష్కరించే విదంగా కృషి చేస్తామని తెలిపారు

# ప్రకృతి ఒడిలో పూల పండుగ..బతుకమ్మ సంబురం!

**ఆడపడుచుల ఆటపాటలతో తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ.**

**పూల పరిమళాలు..జానపద గీతాలు..**

**గౌరమ్మ పూజలతో తొమ్మిది రోజుల పండుగ వైభవం**

.ఏన్కూరు,అక్టోబర్ 12, ప్రభాతవార్త

:చినుకుల చాటు నుంచి..జాలువారిన మంచు బిందువులు..గుమ్మడి ఆకులపై ముత్యాల్లా మెరుస్తుంటే..తొలిపొద్దు కిరణాల..కంటే ముందే గుమ్మడి పువ్వులు వికసిస్తూ ప్రకృతి అందాలను రెట్టింపు చేస్తాయి.పచ్చని తీగల మధ్య ముద్దుగా కనిపించే గుమ్మడి పూలు.. నేలపై పాలధారలు పరచినట్లుగా విరబూసే గునుగు పూలు..పసిడి వర్ణంతో మెరిసే తంగేడు పూలు..రంగురంగుల పూల సమాహారంతో తెలంగాణ ఆడపడుచుల మనసులను దోచుకునే పం డుగే బతుకమ్మ.ప్రకృతిని ఆరాధిస్తూ..పూలనే పూజా సామగ్రిగా చేసుకుని..గౌరమ్మను కొలుస్తూ మహిళలు భక్తిశ్రద్ధ లతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్క ృతి..సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. పూలతో పేర్చిన బతుకమ్మ.. ప్రకృతికి నీరాజనం : బతుకమ్మ పండుగలో చిన్నా పెద్దా..పేద ధనిక అనే తేడా లేకుండా మహిళలంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొంటారు.ఆశ్వయుజ మాసంలో అమావా స్య రోజున ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ పూల పండుగ తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో కొన సాగుతుంది.ప్రతిరోజూ ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తూ..బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజించడం ఈ పండుగలో ని విశిష్టత..పండుగ ప్రారంభం నుంచే గ్రామాల్లో సందడి నెలకొంటుంది.మహిళలతో పాటు చిన్నారులు సైతం తెల్ల వారుజామునే నిద్రలేచి తలంటు స్నానాలు ఆచరించి..పొలాల గట్లపై..చెరువుల పరిసరాల్లో..పెరట్లో విరబూసిన వి విధ రకాల పూలను సేకరిస్తారు.ప్రకృతిలో సహజంగా లభించే పూలతో బతుకమ్మను పేర్చడం ఈ పండుగ ప్రత్యేక



త.తంగేడు..గునుగు..గుమ్మడి..గోరింట..గన్నేరు..మందార..మంకెన..బంతి ..చామంతి తదితర పూలను సేకరించి అందంగా పేర్చేందుకు మహిళలు ఎంతో ఆసక్తి చూపుతారు. గుడి గోపురాన్ని తలపించే బతుకమ్మ : బతుకమ్మను పేర్చడం ఒక కళగా భావిస్తారు.వెదురు తట్ట లేదా పళ్లెం లో



ముందుగా గుమ్మడి ఆకును పరిచి..దానిపై తంగేడు పూలను గుండ్రంగా అమర్చుతారు.అనంతరం గునుగుపూ లతో పాటు వివిధ రకాల పూలను వరుసలుగా పేర్చుతూ పైకి వెళ్లే కొద్దీ చిన్నదిగా ఉండేలా గుడి గోపురాన్ని తలపిం చే ఆకృతిని రూపొందిస్తారు.చివరగా పసుపుతో చేసిన గౌరమ్మను బతుకమ్మపై ప్రతిష్ఠించి పూజిస్తారు.పూల రంగు లు..వాటి అమరిక..ఆకృతి మహిళల సృజనాత్మకతకు..కళానైపుణ్యానికి అద్దం పడతాయి.సాయంత్రం వేళ మహి ళలు..యువతులు సంప్రదాయ వస్త్రాలు ధరించి..ఆభరణాలతో ముస్తాబై తమ ఇళ్ల ముందు లేదా వీధుల్లో బతుక మ్మలను ఏర్పాటు చేస్తారు.వాటి చుట్టూ వలయంగా తిరుగుతూ చప్పట్లు కొడుతూ జానపద గీతాలు ఆలపిస్తారు. ఖిఖిబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు గౌరమ్మ ఉయ్యాలో..పాడిపంటలు చల్లగుండ ఉయ్యాలో..రామ రామ రామ ఉయ్యాలో..రామనే శ్రీరామ ఉయ్యాలో..సిరుల మా తల్లి ఉయ్యాలో..సిరులతో రావమ్మ ఉయ్యాలో..ఖిఖి అం టూ పాడే పాటలు గ్రామీణ వాతావరణాన్ని పులకింపజేస్తాయి.చిన్నారుల కేరింతలు..మహిళల ఆటపాటలు..పూ ల పరి మళాలు కలసి పండుగకు ప్రత్యేక శోభను తీసుకొస్తాయి. తొమ్మిది రోజులూ ప్రత్యేకమే : బతుకమ్మ పండుగలో ప్రతి రోజుకూ ఒక ప్రత్యేకత ఉంటుంది.ఎంగిలిపూల బ తుకమ్మతో ప్రారంభమై అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ..నానబియ్యం బతుకమ్మ..అట్ల బతుకమ్మ.. అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ వంటి వేడుకల అనంతరం తొమ్మిదో రోజు స ద్దుల బతుకమ్మతో పండుగ ముగుస్తుంది.ఆరో రోజు అలిగిన బతుకమ్మ సందర్భంగా ఆటలకు విరామం ఇవ్వడం సంప్రదాయంలో భాగం..ప్రతిరోజూ మహిళలు తమ ఇళ్లలో అందుబాటులో ఉన్న పదార్థాలతో ప్రత్యేక నైవేద్యాలు తయారు చేసి గౌరమ్మకు సమర్పిస్తారు.పండుగలో భాగంగా కుటుంబ సభ్యులు..బంధుమిత్రులు..ఇరుగుపొరుగు వారు ఒకచోట చేరడం ద్వారా పరస్పర అనుబంధాలు మరింత బలపడతాయి. సద్దుల బతుకమ్మ.. సంబురాలకు ముగింపు : తొమ్మిదో రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగ అత్యం త వైభవంగా ఉంటుంది.ఈ రోజున మహిళలు..యువతులు పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చి పసుపు గౌరమ్మను ప్ర తిష్ఠిస్తారు.పులి హోర..పెరుగు అన్నం తదితర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహి స్తారు.సాయంత్రం వేళ సంప్రదాయ చీరలు..పసిడి ఆభరణాలతో ముస్తాబైన ఆడపడుచులు బతుకమ్మలను తీసు కుని వీధుల్లోకి వస్తారు.ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడి పాడు తారు.వీధులు..ఆలయ ప్రాంగణాలు మహిళల సందడితో కళకళలాడుతాయి.బతుకమ్మ ఆటలో పాల్గొనే మహిళ లు..యువతులు అంతా ఒకరితో ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకుంటారు. ఆడపడుచుల పండుగగా పేరుగాంచిన బతుకమ్మలో సద్దుల రోజు పురుషులు సైతం సహకరిస్తారు.బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో పురుషులు వాటిని నీటిలోకి చేర్చడంలో తోడ్పడతారు. నిమజ్జనంతో గౌరమ్మకు వీడ్కోలు : సాయంత్రం సంధ్యా సమయంలో చెరువులు..కుంటలు..కాలువల వద్ద బ తుకమ్మ నిమజ్జన వేడుకలు నిర్వహిస్తారు.నీటిపై తేలియాడే రంగురంగుల పూల బతుకమ్మలు చూపరులను ఆక ట్టుకుంటాయి.నిమజ్జనానికి ముందు బతుకమ్మపై ఉన్న పసుపు గౌరమ్మను తీసుకుని..సంప్రదాయం ప్రకారం నీటి ని చిలకరించి ముత్తైదువులు తమ మంగళసూత్రాలకు పసుపు రాసుకుంటారు.అనంతరం నైవేద్యాలను ఒకరికొక రు పంచుకుంటూ ఖిఖిఇస్తినమ్మ వాయనం..పుచ్చుకుంటినమ్మ వాయనంఖిఖిఅంటూ ఆత్మీయతను చాటుకుంటారు.బ తుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చి ఆడుకునే వేడుక మాత్రమే కాదు.మహిళల ఐక్యతకు.కుటుంబ బంధాల కు..ప్రకృతి పరిరక్షణకు..తెలంగాణ జానపద సంప్రదాయాలకు ప్రతిబింబం..ప్రకృతిలో సహజంగా లభించే పూలను గౌరవించడం..స్థానిక సంప్రదాయాలను భావితరాలకు అందించడం ఈ పండుగలోని అంతరార్థం.పాడిపంటలు స మృద్ధిగా పండాలని..కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని..గౌరమ్మ ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షి స్తూ ఆడపడుచులు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగిస్తారు.పూల సోయగాలు..పాటల సంద ళ్లు..ఆడపడుచుల ఆత్మీయతలు కలగలిసిన బతుకమ్మ పండుగ..తెలంగాణ సంస్క ృతికి సజీవ సాక్ష్యంగా నిలు



స్తుంది.తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం భవిష్యత్తులోనూ మరింత వైభవంగా కొనసాగించాలని ప్రతి ఒక్క రు ఆకాంక్షిస్తున్నారు.

## వర్షాకాల పంటలను కాపాడేందుకు ప్రణాళికాబద్ధంగా సాగునీటి తడులు అందించాలి....

**. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టాలి.**

**యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి ... పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి.**

**ఎల్నినో నేపథ్యంలో ప్రస్తుత పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 12:( ప్రభాతవార్త)

వర్షాకాలంలో సాగు చేసిన పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రణాళికాబద్ధంగా సాగునీటి తడులు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి వ్యవసాయ, ఇరిగేషన్, విద్యుత్, ఉద్యానవన, మిషన్ భగీరథ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో పంటల ప్రస్తుత పరిస్థితి, ఎండి పోయే దశలో ఉన్న పంటలు, సాగునీటి అవసరాలు, అందుబాటులో ఉన్న నీటి వనరులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేయాలని సూచించారు. మండలాల వారీగా ఎన్ని తడుల నీరు అవసరమవుతుందో స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గోదావరి జలాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఇతర ప్రాజెక్టుల ద్వారా నీటిని అందించే అవకాశాలను, ప్రధాన చెరువుల్లో నీటి లభ్యతను, భూగర్భ జలాల పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు వద్ద నీటి లభ్యతపై కలెక్టర్ సంబంధిత చీఫ్ ఇంజినీర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. రానున్న 15 నుంచి 20 రోజుల వరకు నీటి లభ్యత, ప్రవాహాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సాగునీటి విడుదలలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని, పంటలకు అవసరమైన మేరకు తడులు అందించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సాగునీటి అవసరాలు తీర్చడంతోపాటు తాగునీటి అవసరాలకు కూడా తగిన నీటి నిల్వలు ఉండేలా సమన్వయంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. సాగునీటి విడుదల సక్రమంగా జరిగేలా ప్రతి రెగ్యులేటర్ పాయింట్ వద్ద ఒక రెవెన్యూ అధికారి, ఒక పోలీసు అధికారిని నియమించి పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాలువల పరిధిలోని ప్రతి విభాగంలో సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ నీటి ప్రవాహం సజావుగా సాగేలా చూడాలన్నారు. నీటి పంపిణీలో ఎలాంటి అంతరాయాలు లేకుండా, చివరి ఆయకట్టు రైతులకు సైతం తగిన నీరు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పాలేరు జలాశయం నుంచి కూసుమంచి, నేలకొండపల్లి మండలాల ప్రధాన కాలువ లతో పాటు ఇతర కాలువల పరిధిలో పంటలకు రెండు తడుల నీటిని అందించే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు అవసరమయ్యే నీటి పరిమాణం, అందుబాటులో ఉన్న నీటి వనరులు, సాగునీటి సరఫరా సాధ్యాసాధ్యాలపై ఇరిగేషన్ అధికారులు సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. నాగార్జునసాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకొని పాలేరు జలాశయాన్ని నింపే అవకాశాలను కూడా పరిశీలించాలని తెలిపారు. పంటలకు సాగునీరు అందించడంతోపాటు వచ్చే వేసవి వరకు తాగునీటి అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి: రానున్న యాసంగి సీజన్‌లో ప్రాజెక్టులు, భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికపై ముందుగానే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యత తీవ్రంగా పరిమితమయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి వంటి అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని, పప్పుధాన్యాలు, ఆరు తడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.యాసంగిలో సాగునీటి లభ్యతతో పాటు భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయ విద్యుత్ సరఫరాపై కూడా ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు ముందు గానే వాస్తవ పరిస్థితులను వివరించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి వినియోగం అవసరమయ్యే పంటలు సాగు చేసి రైతులు నష్టపోకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ప్రస్తుత వర్షాకాల పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పరిశీలించి, సాధ్యమైన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంటలను కాపాడేందుకు చివరి వరకు రైతులకు ప్రభుత్వ యంత్రాంగం సహకారం అందించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.